నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 1 ఫిబ్రవరి 2024 : పేజీలు 12


### అంతర్ రాష్ట్ర అక్రమ మద్యం రాకెట్ గుట్టు రట్టు చేసిన

# వైయస్ఆర్ జిల్లా పోలీసులు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** గోవా నుండి అక్రమంగా తరలిస్తున్నరూ. 12.52లక్షల విలువైన 1252 ఎన్.డి.పి.ఎల్ మద్యం బాటిళ్లు, ఐచర్ వాహనం స్వాధీనం అయిదుగురు అరెస్టు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్, ప్రొద్దుటూరు పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది మిగతా 2లో

## వైఎస్ఆర్ జిల్లాలో సంక్షేమ వెలుగులు

- జిల్లాలో ఘనంగా వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు
- మహిళాభ్యున్నతే ధ్యేయంగా వరుసగా 4వ ఏడాది
- వైఎస్ఆర్ ఆసరా" లబ్ధిని విడుదల చేసిన ప్రభుత్వం
- జిల్లా వ్యాప్తంగా 30,635 స్వయం సహాయక సంఘాలకు
- 2,97,036 మంది మహిళలకు 4వ విడతగా

రూ. 256.27 కోట్లు మంజూరు



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిఅక్కచెల్లెమ్మలకు అందజేసిన వైఎస్ఆర్ ఆసరాతో వైఎస్ ఆర్ జిల్లాలోని పల్లెటూళ్ళు, పట్టణాల్లోని గల్లీలు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. ఇప్పటికే సంక్షేమ పథకాలవెలుగులతో కలకళలాడుతున్నపొదుపు సంఘాల మహిళల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా 4వ విడతగా అందించిన "వైఎస్ఆర్ ఆసరా" సాయం వారి ఆర్థిక ఎదుగుదలకు గోరంత దీపంలా మిగతా 2లో

### మహిళాభ్యున్నతే ధ్యేయంగా

# మహిళలకు నాలుగో విడత ఆసరా విడుదల

మహిళలకు నాలుగో విడత ఆసరా విడుదల ➤ ఎమ్మెల్యే పోచం రవీంద్రనాథ్ రెడ్డికి హారతిపట్టి స్వాగతం పలికిన సంఘ సభ్యులు

రాష్ట్రంలో మహిళాభ్యున్నతే ధ్యేయంగా మహిళలకు నాలుగో విడత ఆసరా విడుదల చేసిన మహిళల పక్షపాతి సీఎం జగన్ మోహన్ రెడ్డి అని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, కమలాపురం సిఎస్ ఐ చర్చ్ ఆవరణంలో అధికారులు ఏర్పాటు చేసిన నాలుగో విడత ఆసరా సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, యువ నాయకులు నరేన్ రామాంజుల రెడ్డికు హారతి పట్టి స్వాగతం పలికిన మహిళ సంఘ సభ్యులు, ఆసరా మెగా చెక్కును మహిళ సంఘ సభ్యులకు అందించిన కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, అనంతరం సంఘ సభ్యులంతా కలిసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి, నరేన్ రామాంజల రెడ్డికి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు, అలాగే సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సంఘ సభ్యులు, కేక్ కటింగ్ చేశారు,



మహిళలకు ఆసరా లబ్ధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే..



మాట్లాడుతున్న పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

**కమలాపురం మేజర్ న్యూస్ :** ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని తెలిపారు, మహిళల అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైయస్సార్ ఆసరా ద్వారా రాష్ట్రంలోని సంఘ సభ్యులకు ఆర్థిక సహాయంఅందిస్తున్నదిమన ప్రభుత్వంఅన్నారు,రాష్ట్రంలోని సమస్యలు తెలుసుకున్న మన జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలపేరుతో రాష్ట్ర అభివృద్ధికి ప్రజలకు మేలు చేయడం జరుగుతుందన్నారు, వైసీపీ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చెప్పిన హామీలన్నీ అమలు పరిచిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు, కమలాపురం మండలంలో మహిళా సంఘాలకువాడు విడతలుగా సంవత్సరం సంవత్సరం వైయస్సార్ ఆసరా ద్వారా మహిళలకూ ఆర్థిక సహాయం అందించడం మిగతా 3లో

# రాష్ట్ర అభివృద్ధి మేధావి చంద్రబాబుతోనే



### భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గోటూరు పంచాయతీలో పుత్తా నరసింహారెడ్డి

**వల్లూరు మేజర్ న్యూస్ :** అభివృద్ధిలో వెనుకబడిన ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలంటే మేధావి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం లోని వల్లూరు మండల పరిధిలో గోటూరు పంచాయతీలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన అప్పటినుంచి ప్రతి ఇంటికి నష్టం జరిగిందని వివరించిన పుత్త నరసింహారెడ్డి, విస్తృతంగా భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుత్తా మాట్లాడుతూ అధికారం అడ్డం పెట్టుకొని అన్ని విధాలుగా అక్రమాలకు పాల్పడుతూ ప్రతి ఒకటి రాష్ట్రంలో దోచుకోవడమే పనిగా ఉంటున్న వైసిపి నాయకులకు, జగన్మోహన్ రెడ్డికి ఇక టైం అయిపోతుందని తెలిపారు, అభివృద్ధి బాటలో నడవాల్సిన మన రాష్ట్రాన్ని ఉద్యోగాలు లేక, పారిశ్రామలకు రాక, నిరుద్యోగులు విలవిలలాడుతున్న పరిస్థితి మన రాష్ట్రంలో ఏర్పడిందన్నారు, అలాగే మేలు చేస్తున్నాం అని చెప్తున్నా అధికార పార్టీ స్థిరంగా బాగుపడిన ఒక్క కుటుంబమైన ఉందా అని ప్రశ్నించారు, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది, అలాంటి రైతును కూడా బాగుపరచలేని పరిస్థితి జగన్ రెడ్డిది అన్నారు, అబద్ధపు హామీలన్నీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్నే దోచుకున్నారని తెలిపారు, రాష్ట్రం బాగుండాలన్న, రాష్ట్ర ప్రజలు మళ్లీ ఉత్సాహంగా మిగతా 3లో



# జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిం చడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానికరాయచోటిలోని కలెక్టరేట్లోని తన చాంబర్ నందు జిల్లా కలెక్టర్‌గాఅభిషేక్ కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సొంత రాష్ట్రం అయిన ఆంధ్ర ప్రదేశ్ లో అన్నమయ్య జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు ఇతర అభివృద్ధి కార్యక్ర మాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్య మన్నారు. "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమంలో వచ్చే మిగతా 2లో

# వైఎస్ఆర్ జిల్లాలో సంక్షేమ వెలుగులు

కొండంత వెలుగును పంచుతోంది. ప్రభుత్వం అందించిన ఈ సాయంతో పేద కుటుంబాల్లో మహిళలకు మెండైన గౌరవంతో పాటు వారిలో నిండైన ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది, అభిరుచి, నైపుణ్యం ఉన్న ఏ రంగంలోనయినా వైఎస్ఆర్ ఆసరా సాయాన్ని వ్యాపార పెట్టుబడిగా వాడుకునే చక్కటి అవకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కచెల్లెమ్మలకు కల్పించారు. అడబిడ్డలకు ఇచ్చిన ఈ ఆర్థిక సాయానికి ఎలాంటి ఆంక్షలు లేవని, మహిళలు ఆసరా సాయం మొత్తాన్ని ఏ అవసరాలకైనా వినియోగించుకోవచ్చని కూడా స్పష్టం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిరంతరాయంగా వరుసగా 4వ ఏడాది వైఎస్ఆర్ ఆసరా సాయాన్ని కూడా ఇటీవలే విడుదల చేసారు. జిల్లా వ్యాప్తంగా 30,635 స్వయం సహాయక సంఘాలకు గాను. 2,97,036 మంది మహిళలకు, 4వ విడతగా రూ. 256.27 కోట్లు మంజూరయింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు డిఆర్డీఏ అధికారుల సమన్వయంతో రెండు వారాల పాటు మండల స్థాయిలో ఉత్సవ వాతావరణంలో సమావేశాలను ఏర్పాటు చేసి ఆ మండలాలకు సంబందించిన స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వైఎస్ ఆర్ ఆసరా లబ్ది మొత్తాన్ని సూచిస్తూ మెగా చెక్కును కూడా పంపిని చేయడం జరుగుతోంది, ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం. మహిళాభివృద్ధి ద్వారానే కుటుంబాల ఆర్థిక వృద్ధి సాధ్యమని భావించిన ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకంలోనూ మహిళలనే సారధులుగా నిలిపి సంక్షేమ ప్రగతి చక్రాలను ముందుకు నడిపిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రాష్ట్ర ప్రజలకు విరివిగా అందించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా వారోత్సవాలను ఊరూరా ఉత్సవంలా నిర్వహించేందుకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రోత్సహిస్తున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ పరిధిలో రోజుకొక మండల కేంద్రంలో పొదుపు సంఘాల లబ్ధిదారు మహిళలతో సమావేశాలు నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, డీఆర్డీఏ సిబ్బంది మహిళా సాధికరత, ఆర్థిక అభివృద్ధి అంశాలపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలకు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నారు. కడప పట్టణ నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఎస్.బి.అంజాద్ బాషా ఆధ్వర్యం లో, కమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవీం ద్రనాద్ రెడ్డి ఆధ్వర్యంలో, బద్వేలు నియోజక వర్గంలో ఎమ్మెల్యే డా. సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిం దరెడ్డి, ఆధ్వర్యంలో, జమ్మలమడుగు నియోజక వర్గంలో ఎమ్మెల్యే డా. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో, మైదుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, పులివెందుల ప్రాంతంలో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో.. వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పలుచోట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటాలకు పలుచోట్ల పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు పాలాభిషేకం చేస్తున్నారు.

**వైఎస్ఆర్ ఆసరా"పై పలువురు మహిళల మనోభావాలు**

1.ముఖ్యమంత్రి తండ్రికి తగ్గ తనయుడు గతంలో తన సుదీర్ఘ పాద యాత్రలో మహిళలకు ఇచ్చిన హామీలన్నీ నెర వేరుస్తూ ముఖ్యమంత్రి మహిళల పక్షపాతిగా మహిళలకు పెద్దపీట వేస్తున్నారూ. ఈ రోజు మహిళల ముఖంలో చిరునవ్వులు



కనిపిస్తున్నాయంటే సీఎం జగనన్నచలువే. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి బిడ్డగా తండ్రి కి మించిన తనయుడుగా జగనన్నపేరు గడించారు.

– తొట్టి జమీల, బిస్మిల్లా ఎస్.హెచ్.జి., ఖాదర్ పల్లె, చాపాడు.

2. ఎన్ని జన్మలెత్తినా జగనన్న రుణం తీర్చుకోలేం కరోనా కష్టకాలంలో బ్యాంకు రుణాలు కట్టేందుకు ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఇలాంటి తరుణంలో ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళల రుణాలు



మాఫీ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మహిళలసంక్షేమమే ధ్యేయంగాఅన్నిరంగా లలో మహిళలకుపెద్దపీట వేస్తున్నముఖ్యమంత్రి జగనన్న రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చు కోలేము.

– శోభారాణి, వెన్నెల ఎస్.హెచ్.జి., పలుగురాళ్లపల్లె, బి.మఠం

3. ఇది మా అదృష్టం జగనన్న లాంటి ముఖ్య మంత్రి రాష్ట్రాన్ని పాలించడం మహిళ అదృష్టంగా భావిస్తున్నాం. వైఎస్ఆర్ ఆసరా ద్వారా మా సంఘంలో మహిళలందరికీ ఆర్థిక సాయం అందింది. ఈ రోజు రాష్ట్ర మహిళలంతా జగనన్న



ప్రభుత్వానికి జై కొడుతున్నారు. ఇలాంటి సీఎం పదికాలాలపాటుకొనసాగాలని ఆకాంక్షిస్తున్నా.

–నిర్మల, ప్రియదర్శిని ఎస్.హెచ్.జి., కె. బుడ్డాయపల్లె, కాజీపేట.

4. ఎప్పటికీ జగనన్న. ప్రభుత్వమే ఉండాలి గతంలో ఎన్నడూ లేని విధంగా డ్వాక్రా రుణాలకు సంబందించిన వడ్డీని వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా రీయింబర్స్మెంట్ అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి డ్వాక్రా మహిళలమంతా జీవితాంతం రుణపడి ఉంటాం. మహిళాసాధికారతకు 100%స్ఫూర్తినిచ్చేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. ఎప్పటికీ



రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నా.

–గడ్డం సుబ్బలక్ష్మి, స్పందన ఎస్.హెచ్.జి., రాచన్నాయపల్లె, చెన్నూరు.

5. జగనన్న సేవలు చరితలో నిలుస్తాయి పొదుపు సంఘాల నిరుపేద మహిళలకు వై.ఎస్.ఆర్. ఆసరా పథకం ఒక వరం. మహిళలు ఆర్థిక సాధికార సాధన కోసం జగనన్న చేస్తున్న కృషి అభినందనీయం. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మహిళలకుఅండగా ఉండటం మా అదృష్టం. మాట తప్పని ముఖ్య మంత్రిగా మా జగనన్న చరిత్రలో



నిలుస్తారు. ఈనలు గున్నరేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధిని చూశాం.

–పి. వెంకట సుబ్బమ్మ, శివ ఎస్.హెచ్.జి., మిట్టమాను పల్లె, మైదుకూరు..

## అంతర్ రాష్ట్ర అక్రమ మద్యం రాకెట్ గుట్టు రట్టు చేసిన వైఎస్ఆర్ జిల్లా పోలీసులు

జాయింట్ ఆపరేషన్ ప్రొద్దుటూరు టూటౌన్ పరిధిలోని జమ్మలమడుగు, మైదుకూరు రహదారిపై వాహన తనిఖీల్లో పట్టుబడ్డ అక్రమ మద్యం కూరగాయల మాటున తరలిస్తున్న నిందితులు పట్టుబడ్డ మద్యం బాటిళ్లలో 240 మ్యాన్షన్ హౌస్ బ్రాందీ, 750 ఎం.ఎల్ బాటిళ్లు, 672 రాయల్ స్టాగ్ విస్కీ, 750 ఎం.ఎల్, 168 బ్లెండర్స్ ప్రైడ్ విస్కీ 750 ఎం.ఎల్, 172 రాయల్ ఛాలెంజ్ 750 ఎం.ఎల్ విస్కీ బాటిళ్లు ఉన్నాయి. అరెస్టయిన వారిలో నంద్యాల జిల్లా డోన్ కు చెందిన ఈడిగ శ్రీధర్ (27), రేకులకుంట వనీత్ కుమార్ రెడ్డి(28) బారికె శ్రీరాములు(28), ఈడిగ రవి (21), ప్రొద్దుటూరు కు చెందిన వేంపల్లి రవి కుమార్ రెడ్డి (35 )లు, భారీగా అక్రమ మద్యం తరలిస్తున్న ఐచర్ మినీ లారీ తో పాటు రూ. 12.52 లక్షల విలువైన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ప్రొద్దుటూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి.ఇబ్రహీం, ప్రొద్దుటూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్బ్యూరోఇన్స్పెక్టర్ మహేష్ కుమార్, ఎస్.ఐ కిషోర్, రాజుపాలెం హెడ్ కానిస్టేబుల్ కె.నాగాంజనేయులు, ప్రొద్దుటూరు వన్ టౌన్ కానిస్టేబుల్డి.బాబాఫక్రుద్దీన్,ప్రొద్దుటూరుటూ టౌన్ సిబ్బంది టి.గంగాధర్, జి.శివన్నారాయణలను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందచేశారు. జిల్లా వ్యాప్తంగా 13 చెక్ పోస్టులు ఏర్పాటు ముమ్మరంగా తనిఖీలు, జిల్లా వ్యాప్తంగా సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, మద్యం, ఇతరత్రా వస్తువులను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాత్రి పూట గస్తీ ముమ్మరం చేయడం జరిగిందన్నారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు..

## జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యం



ప్రతి ఫిర్యాదును పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, ఎన్జీవోలతో సమన్వయం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలం దరికీ చేరువయ్యాలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోఎన్నికలనుస్వేచ్ఛగానిష్పక్షపాతంగానిర్వహించడం తన ప్రాధాన్యతా పనులలో అత్యంత కీలకమని తెలిపారు. అనంతరం, వివిధ శాఖల జిల్లాఅధికారులతో తన ఛాంబర్ నందు సమీక్షించి తగు సూచనలు చేశారు. బాధ్యతలు స్వీకరించే ముందు రాయచోటిలోని వీరభద్ర స్వామి ఆలయానికి వెళ్లిప్రత్యేకపూజలునిర్వహించిదేవుడివద్దఆలయఅర్చకులతో వేదమంత్రాలతో ఆశీర్వాదం తీసుకున్నారు. నూతన జిల్లా కలెక్టర్ కి కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వృత్తిని దైవంగా భావించిన ఎంఇఓ వీరారెడ్డి

**– ఘనంగా పదవి విరమణ సన్మానోత్సవం**

**వేంపల్లె మేజర్ న్యూస్:** 37 సంవత్సరాల 6 నెలల పాటు అంకిత భావంతో పనిచేసి వృత్తినే దైవంగా భావించి మన్ననలు పొందిన ఎంఇఓ వీరారెడ్డి అని జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి కొనియాడారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో పదవి విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగ అధికారికి తప్పనిసరని, తన పదవి కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని చెప్పారు. అలాగే పదవి విరమణ పొందిన ఎంఇఓ వీరారెడ్డికి ఆయన విడ్కోలు పలికారు. వేంపల్లె మండల ఎంఇఓ-1 జాఫర్ సాదిక్, ఎంఇఓ-2 స్టాలిన్ ఐజాక్, మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు ఆయనకు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.




## బొగ్గుల బట్టి ప్రమాదవశాత్తు ధ్వంసం



**లింగాల క్రైమ్ మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం లింగాల గ్రామంలో అగ్ని ప్రమాదంలింగాల గ్రామంలో భాస్కర్ రెడ్డి తోట సమీపంలో ఉన్న బొగ్గుల బట్టి ప్రమాద వశాత్తు కాలిపోయింది. గ్రామస్తులు విషయాన్ని తెలుసుకున్నవెంటనే పులివెందుల ఫైర్ ఇంజన్ కు కాల్ చేయడం తో వారు వచ్చి అగ్ని మంటలను ఆర్పి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఫైర్ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో వారి సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. ఏది ఏమైనప్పటికీ పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది



## పాస్ పోర్ట్ పోయింది

**అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం 14/87, మందిరం హరిజనవాడ గ్రామానికి చెందిన చిన్నపు గంగాధర్ భార్య చిన్నప్పు రెడ్డమ్మ అను నేను 23-01-2024వ తేదీన స్వగ్రామం మందరం వెళ్ళుటకు రాజంపేట పాత బస్టాండ్ లో బస్సు ఎక్కుతుండగా పాస్పోర్టు చీశీ. ా8931639 పోయినది. దొరికిన వారు తెచ్చి ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి కాంటాక్ట్ నంబర్ 9701066091.**

## సి సి రోడ్లును పరిశీలించిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** బుధవారం సాయంత్రం రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్వీ నగర్ నందు సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లను ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. ఆయన అధికారులకు రాజీ పడకుండా, పటిష్టంగా ఉండేటట్లు చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి, ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, పట్టణ కన్వీనర్ రమేష్,గణేష్,రంగమ్మ , వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి మేధావి చంద్రబాబుతోనే

గడపాలన్న,తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టాలి, నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అన్నారు, ప్రతి కుటుంబం బాగుపడేలా తెలుగుదేశం పార్టీ పథకాలు ఉంటాయని, చెప్పిన పథకం చెప్పినట్టుగా ప్రజలకు అందించేది చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటేసి టిడిపిని గెలిపించుకొని, వైసీపీని ఇంటికి సాగనంపాలన్నారు, గోటూరు పంచాయతీలో వైసీపీ నుంచి టిడిపిలోకి 30 కుటుంబాలు చేరాయి అన్నారు, ఎన్నికల దగ్గరికి వచ్చే కొద్ది టిడిపిలో చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, మండల టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగన బోయిన హరికృష్ణ యాదవ్, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, గొటూరు టిడిపి నాయకులు సునీల్ కుమార్ రెడ్డి, అంబవరం రమణ, కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఎల్లారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, కడప పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వహః కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు, కమలాపురం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి,ఇసుకపల్లివెంకట సుబ్బారెడ్డి, మాధవ రెడ్డి,రాముడు, రాజేష్, సద్దాం హుస్సేన్, మండలంలోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు పుత్తా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మహిళాభ్యున్నతే ధ్యేయంగా మహిళలకు నాలుగో విడత ఆసరా విడుదల



జరిగిందన్నారు, అదేవిధంగా వైయస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా నాలుగో విడత మండలంలోని 800 సంఘాలకు గాను, 6 కోట్ల 33 లక్షల 29 వేల 250 రూపాయలు మండల సంఘ సభ్యులకు అందించడం జరిగిందన్నారు, దేశమంతా మన రాష్ట్రం వైపు చూసేలా మనం అభివృద్ధి బాటలో నడిచేలా ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని తెలిపారు, మరొక్కసారి జగన్మోహన్ రెడ్డి సీఎం చేసుకుంటే 40 ఏళ్లు ఆయనే సీఎంగా ఉంటారన్నారు, ఆయనకు వయసు ఉంది అభివృద్ధి చేసే ఆలోచనలు ఉన్నాయి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే తెలివితేటలు ఉన్నాయని పేర్కొన్నారు, ప్రపంచమంతా కరోనా ఏటుకు భయపడి ఎక్కడ పనులుఅక్కడఆగిపోయేపరిస్థితిఏర్పడింది, అంతటి సమయంలో కూడా బడ్జెట్ సహకరించకపోయినా మన రాష్ట్రంలోని ఉద్యోగులకు నెల నెల జీతాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు, సమస్యలు ఎన్ని వచ్చినా రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచినప్రభుత్వంజగన్మోహన్‌రెడ్డివెనకాలప్రజలంతాఉన్నారని తెలిసి ఓర్వలేక ప్రతిపక్షాలు పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారన్నారు, వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో 175 అధికమైన మెజార్టీతో వైసిపి పార్టీని అధికారంలోకి తెచ్చుకొని సీఎం గా జగన్మో హన్ రెడ్డిని చేసుకోవాలన్నారు, ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసిన జగన్మోహన్ రెడ్డి ఎనకాల రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో జ్యోతి, పిఓపిఆర్డి శారద రెడ్డి, ఏపీఎం అపర్ణ, మండల వైసీపీ అధ్యక్షులు ఉత్తమ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, జడ్పీ సభ్యులు సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు కేశవరెడ్డి, సి ఎస్ నారాయణ రెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ పుల్లారెడ్డి, మహమ్మద్ సాదిక్, మైనార్టీ కార్పొరేషన్ సభ్యులు ఇతరుల, రాజోలి వీరనారాయణరెడ్డి, వార్డ్ మెంబర్ రాజోలు నిఖిల్ రెడ్డి,మర్రిసుబ్బన్న,వెలుగు సీసీలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# సచివాలయాల వ్యవస్థతో పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరం

– మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సచివాలయాల వ్యవస్థ తో పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ పెట్టిన ముఖ్యమంత్రి జగన్ పంచాయతీ రాజ్ శాఖ కు పని లేకుండా చేశాడని విమర్శించారు.వైసీపీ హయాంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని, పంచాయతీరాజ్ వ్యవస్థ భారతదేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనదని వివరించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి వుందని, అటువంటి పంచాయితీ లు జగన్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వచ్చే కేంద్ర నిధులను జగన్ మోహన్ రెడ్డి దారి మళ్లించారని, నవరత్నాలు తప్పా అభివృద్ధి జగన్ కు అవసరం లేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, గ్రామాలలో సర్పంచ్ లు, ఎంపిటిసి లకు, జడ్పిటిసిలు లకు విలువ లేక ఉత్సవ విగ్రహాలలా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, వెంకట్రామిరెడ్డి, అమీర్ బాషా, వద్ది బాలుడు, నాయకులు వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే తనిఖీ చేసిన ఎంపీడీవో సురేంద్రనాథ్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో బుధవారం ఎంపీడీవో సురేంద్రనాథ్ పలు పంచాయతీలలో జరుగుతున్న కుల గణన సర్వే పై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అధికార యంత్రా ంగం కులగణన త్వరితగతిన వందశాతం పూర్తి చేయాలని తెలిపారు. కుల గణన సర్వేలో వలసలు వెళ్లిన వారిని రప్పించి సర్వే నిర్వహించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కులగణనసర్వే85%పూర్తయిందని100%పూర్తి చేయడానికి కృషిచేస్తున్నట్టు చెప్పారు.అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలుదిగ్విజయంగా పూర్తి చేశామని ఇందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, అధికారులుప్రతిఒక్కరికికృతజ్ఞతలుతెలిపారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ వివేకానంద, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# దిగ్విజయంగా కొనసాగుతున్న 141వ రోజు పవన్ అన్న ప్రజా బాటకార్యక్రమం



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం లోని జి రెడ్డివారి పల్లి పంచాయతీలో141వరోజుపవన్‌అన్నప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ,వాటిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలుజనసేనతెలుగుదేశంపార్టీకిప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఎన్నికలు ఎప్పుడొస్తాయాఅనిఎదురుచూస్తున్నారన్నారు.రాబోయేఎన్నికల్లోజనసేన టిడిపిపార్టీ మద్దతుదారున్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేతవికాసకార్యదర్శిరాటాలరామయ్య,జనసేననాయకులు వెంకటేశ్వర రావు,పోలిశెట్టిశ్రీనివాసులు,చౌడయ్య, చంగల్ రాయుడు, కిషోర్ ,జనసేన వీర మహిళలు, సుగుణమ్మ, లక్ష్మమ్మ, శిరీష, మాధవి, పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి మృతికి పలువురు నివాళులు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ, ములకల చెరువు మాజీ మార్కెట్ ఛైర్మన్ బూర్లపల్లి కృష్ణరెడ్డి అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు.ఆయన మృతికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.టీడీపీ నాయకుడు దాసరిపల్లి జయచంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏవీ లక్ష్మీదేవమ్మ, మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ గొనివారి శ్రీనివాసులు,సీడ్ మల్లికార్జున నాయుడు, టీడీపీ రాష్ట్ర మైనారిటీ మహిళా కార్యదర్శి పర్వీన్ తాజ్ ఆయనకు పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపులు

## ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు

**పులివెందుల మేజర్ న్యూస్ :** ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆఖరి రోజు అయిన బుధవారం ఏడవ రోజులో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. వై . నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో వై ఎస్ వి ఆర్ ఎం కాలేజ్ విద్యార్థినిలు అయిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు దత్తత గ్రామమైన బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినిలకు ఆటలపోటిలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేయడమైనది అలాగే ముగింపు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాంలో విద్యార్థినులకు ఎన్ ఎస్ ఎస్ లక్ష్యాలను పాఠశాల అధ్యపకులైన ప్రకాశ్ రెడ్డిసార్ , కౌన్సిలర్ మూలి.మహేష్ రెడ్డి క్లుప్తంగా వివరించారు. అలాగే సమాజంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలనిడాక్టర్‌వై.నాగేంద్రమ్మసూచించారు.ఈకార్యక్రమంలోభాగంగా ఎన్‌ఎస్ ఎస్‌సేవాకార్యక్రమంలోపాల్గొన్నవిద్యార్థినులకుప్రమాణపత్రాలను అధ్యాపకులు రవి,విజయ్‌కుమార్‌రెడ్డి,రామమోహన్‌రెడ్డి,విజయ లక్ష్మి మేడం , అందచేశారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణం శివాలయం వద్ద తిరుపతి కడప ప్రధాన రహదారిలో బుధవారం ఉ దయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కృష్ణా నాయక్ అలియాస్ చిన్న (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతపురం జిల్లా గుత్తి బాట తండా గ్రామానికి చెందిన కృష్ణ నాయక్ అలియాస్ చిన్న తండ్రి భీమా నాయక్ జీవన బ్రతుకై కూలి పనులు చేసుకునేందుకు రాజంపేట కు వలస వచ్చి ప్రతిరోజు కూలి పనులకు వెళ్తూ రాజంపేటలో నివాసం ఉంటున్నాడు. ఈరోజు ఉదయం కృష్ణా నాయక్ చిన్న తన మోటార్ సైకిల్ పై అమ్మవారి శాల వైపు నుంచి పాత బస్టాండ్ వైపుకు వెళుతూ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన స్కూలు వ్యాను కింద పడిపోయారు. దీంతో తలకు బలమైన తీవ్ర గాయాలుకావడంతోఅక్కడికక్కడే చనిపోయాడు. విషయం తెలుసుకున్న బంధువులు ప్రమాదస్థలానికి చేరుకుని బోరున విలపిస్తూ రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రాజంపేట పట్టణంలో ట్రాఫిక్ స్తంభించింది. పట్టణ సిఐ మద్దెయ్య ఆచారి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని తన సిబ్బందితో దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రమాద ఘటనకు సంబంధించి సిసి ఫోటోలను వీడియోలను బయటకు తీసి ప్రమాదం ఎలా జరిగింది ఏ కోణంలో జరిగింది ఈ ప్రమాదంలో తప్పు ఎవరిది అనే అంశాలపై సంఘటనా స్థల సమీపంలో ఉన్నటువంటి వారిని ది విచారిస్తున్నారు. అయినప్పటికీ మృతుని బంధువులురాజంపేటపట్టణపోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాసేపు గుమికూడి బైఠాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తమకున్యాయంచేయాలని బిజెపి నాయకులునాగోతురమేష్ నాయుడుకి మొరపెట్టుకున్నారు. స్పందించిన నాగో రమేష్ నాయుడు పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకుని సీఐతో చర్చించి మృతిని బంధువులకు నచ్చ చెప్పారు

# మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం

– మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సిఎం జగన్ దే – నాలుగో విడత ఆసరా మెగా చెక్కు పంపిణీ




**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మహిళా సాధికారత సిఎం జగనన్నతోనే సాధ్యమైందని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉర్దూ షాదిఖానలో ఎంపిడిఓ దివిజ సంపతి ఆధ్వర్యంలో వైఎస ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. అలాగే ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో ప్రతి మహిళ సాధికారత సాధించినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళల విషయంలో అన్ని రంగాల్లో, వివిధ విభాగాల్లో..చట్టసభల్లో, ఆయా కార్పొరేషన్లో ఛైర్మన్, డైరెక్టర్ పదవులు కల్పించి ప్రముఖ స్థానం కల్పించారన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, చేదోడు, పాలవెల్లువ, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ పథకం, ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు మంజూరు ఇలా చెప్పుకుంటూ పోతే మహిళా లోకానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం ఎదైనా ఉందంటే అది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం డ్వాక్రా పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి..పొదుపు సంఘాల రుణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా వారి చేతికే అందజేసిన సిఎం జగన్ దేనన్నారు. మహిళల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా సిఎం పాలన అందిస్తున్నట్లు వివరించారు. అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను నిలుపుకున్న సిఎం జగన్ మాత్రమేనని స్పష్టం చేశారు. అలాంటి ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో ఉండడం అదృష్టంగా భావించాలని, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సారధ్యంలో జిల్లా ప్రగతితో పాటు వేంపల్లె మండలాభివృద్ధి పరుగులుపెడుతోందన్నారు. నిరంతరం ప్రజాసేవకే తప్పిస్తున్నసిఎంజగన్,ఎంపిఅవినాష్‌లను ఆశీర్వదించాల్సినఅవసరంఉందని, రాబోయే ఎన్నికల్లో వారికి ఘనవిజయాన్ని అందించాలని కోరారు. అనంతరం రూ.10,06,23,384 ల మెగా చెక్కును స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ ఏరియా కోఆర్డినేటర్ నిలకంఠారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎపిఎం బాలస్వామి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# చౌటపల్లి గ్రామంలో రోడ్డు నిర్మించేందుకు సర్పంచ్ కృషి ప్రశంసనీయం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** చౌటపల్లి గ్రామంలో రోడ్డు నిర్మించేందుకు సర్పంచ్ మార్తల చంద్ర ఓబుళరెడ్డి కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక జమ్మలమడుగు రోడ్డు వైయస్సార్ సర్కిల్ వద్ద నుండి చౌటపల్లెకు పోవడానికి సీ.సీ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి పంచాయతీ సర్పంచ్ మార్తాల చంద్రఓబుల రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ బీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, దొరసానిపల్లె పంచాయతీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, మరికొందరు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# అక్క చెల్లెమ్మలకు జగనన్న వరాల జల్లు

ఆడపడుచుల జీవితాల్లో కాంతులు నింపిన జగనన్న – వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు



**పులివెందుల మేజర్ న్యూస్** : అక్క చెల్లెమ్మలకు జగనన్న వరాల జల్లు కురిపించడం జరుగుతుందని, ఆడపడుచుల జీవితాల్లో కాంతులు నింపిన జగనన్నకు ధన్యవాదాలు తెలియజేస్తూపులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. వాటిలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా సంబరాలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ జివి రమణ రెడ్డి మెప్మా పీడీ వై సురేష్ రెడ్డి , సి ఎం ఎం బి రాజేశ్వరి మెప్మా ఆర్పీలు కోలాటాలతో ఘనస్వాగతాన్ని పలికారు. అనంతరం ముందుగా వైయస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి దీప ప్రజ్వలన నిర్వహించి, 9కోట్ల 58 లక్షల 68వేల397 రూపాయల మెగా చెక్కును డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు అందించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ2019 ఇచ్చిన హామీ ప్రకారం ఈనాటికీ నాలుగు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీని చేస్తున్నాం. ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం పేద ప్రజల పట్ల అభివృద్ధిని మెరుగుపొందించడం ఈనాడు వాలంటీర్ వ్యవస్థ అయితేనేమి సచివాలయం వ్యవస్థ ద్వారా అనేక సంక్షేమ పథకాలు ఉదయాన ఏడో గంటకి మీ గడప వద్దకు చేరుతున్నాయి. ఇటువంటిఘనత మన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ది, ఇలాంటి ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలి. దొంగ హామీలుఇచ్చినటువంటిప్రభుత్వానికి నమ్ముతారో...! ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని పేద ప్రజల కన్నీళు తుడిచినటువంటి ప్రభుత్వాన్ని నమ్ముతారో....! మీకే వదిలేస్తున్నాను. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కి మరియు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి కి మద్దతుగా నిలబడి మీరు ఉంటే ఇవే సంక్షేమ పథకాలు కొనసాగుతాయి లేని యెడల దొంగ హామీలు చెప్పినటువంటి వారిని నమ్మితే మళ్లీ మీకు మోసం చేస్తారు. మళ్లీ మోసపోతారో అభివృద్ధిని తెలుసు కొని మద్దతుగా నిలబడతారో మీకే అవకాశం వది లేస్తున్నాను. ఈ ఆసరా కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలు రుణమాఫీలు తీరిపోతున్నాయి మహిళలందరూ ఒక పండగవాతావరణంలోనెలకొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, పార్నపల్లి కిషోర్, లక్ష్మీ భార్గవి ,లక్ష్మీ ప్రసన్న, గుల్జార్ బేగం, కో ఆప్షన్ చంద్రమౌళి,జెసిఎస్‌చంద్రమౌళి,అంబకపల్లి నారాయణస్వామి,మెప్మాఆర్పీలు,సిబ్బంది,డ్వాక్రా మహిళలుసంబంధితఅధికారులు,తదితరులు పాల్గొన్నారు






# బృంద వృద్ధాశ్రమంలో సేవకుడు కూన ఈశ్వర్ రెడ్డికి సన్మానం..


కూన ఈశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వల్లూరు మేజర్‌న్యూస్** : కడప నగరం ఆజాద్ నగర్ సమీపాన ఉన్న బృంద వృద్ధాశ్రమం 9వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించి మెమొంటో ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బృంద వృద్ధాశ్రమం చైర్మన్ బాల సుబ్బయ్య వృద్ధాశ్రమ స్థాపించి ఒక కొడుకు లాగా వృద్ధులను చూసుకోవడం అభినందనీయమన్నారు, అలాగే 9వ సంవత్సర వార్షికోత్సవ సందర్భంగా జిల్లాలోని సేవ మూర్తులకు సేవా కార్యక్రమాలు చేసే వారిని పిలిచి ముఖ్య అతిధులు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా ఘనంగా సన్మానించి మెమొంటో ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు, సేవ మూర్తులను సన్మానించడం వలన మనిషిలో మరింత సేవా గుణం పెంచుతుందన్నారు.

# ఘనంగా ముగిసిన యు ఎస్ ఓ- ఇండియా రాయలసీమ స్థాయి అంతర్ పాఠశాలల పోటీలు




**పులివెందుల మేజర్‌న్యూస్** : ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యు ఎస్ ఓ న్యూఢిల్లీ , వారి ఆధ్వర్యంలో మంగళవారం, జనవరి 30వ తేదీ బుధవారం 31వ తేదీ రెండురోజులపాటు పులివెందుల పట్టణం లోని శ్రీ వై.ఎస్.ఆర్.ఆర్. లయోల డిగ్రీ కాలేజ్ ఆవరణలో లో బృంద నృత్యం, ఇంగ్లీష్ డ్రామా, ఇంగ్లీష్ వక్తృత్వం, సైన్స్ ప్రాజెక్ట్ మరియు స్పాట్ పెయింటింగ్ అంశాలలో రాయలసీమ స్థాయి అంతర్ పాఠశాలల పోటీలు జరిగాయి. ఈ పోటీల లో రాయల సీమజిల్లాల్లోని కడప, అనంతపూర్, ప్రొద్దుటూరు, పులివెందుల రాజంపేట,రాయచోటి, తాడిపత్రి, వెంపల్లి పట్టణాల నుండి మొత్తం 23 పాఠశాలలు పాల్గొన్నాయి. మంగళవారం 30వ తేదీన కార్యక్రమ ప్రారంభోత్సవమ్ సందర్భంగా మరియు బుధవారం 31వ తేదీన ముగింపు సందర్భంగా శ్రీ విద్యాధరి విద్యార్థులచే ప్రదర్శిం పబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అత్యద్భుతంగా ఉండి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకొని అలరించాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా యు ఎస్ ఓ సెక్రటరీ జనరల్ శ్రీమతి నీనా జైన్ న్యూఢిల్లీ, జె ఎన్ టి యూ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ రమణా రెడ్డి , లొయోల డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ అమల ఆరోక్యరాజ్ ,యుఎస్ఓ ఎగ్జిక్యూటివ్ మెంబెర్,శ్రీ విద్యాధరి విద్యాసంస్థ సి.ఈ.ఓ. అయిన శ్రీ డి. భానుప్రకాశ్ పాల్గొన్నారు. పోటీలకు ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. వివిధ అంశాలలోని పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి బహుమతులను గెలుచుకున్నారు. రాజంపేటకు చెందిన శ్రీ సాయి విద్యాలయ పాఠశాల విద్యార్థులు అత్యధిక బహుబతులు సాధించారు. ఇంకా వివిధ అంశాలలో బహుమతులు సాధించినవారిలో వెంపల్లి శ్రీచైతన్య పాఠశాల, శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్, అనంతపూర్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్, రాయచోటి రాజు విద్యాసంస్థలు, తాడిపత్రి పద్మవాని స్కూల్, ప్రొద్దుటూరు గోపికృష్ణ స్కూల్, కడప బలవికాస్ స్కూల్, శాంతినికేతన్ స్కూల్, పులివెందుల నారాయణ స్కూల్ విద్యార్థులు ఉన్నారు. రెండు రోజుల పాటు ఈ అంతర్ పాఠశాలల పోటీలు ఎంతో ఉత్సాహంగా, అట్టహాసంగా జరిగాయి.




# వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వివిధ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి, మొదటి బహుమతి సాధించినట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 30న పులివెందులలోని లయోల డిగ్రీ కళాశాల నందు యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(యుఎస్ఓ)ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ ఫెస్ట్-2024 నిర్వహించిన ఐదు రకాల పోటీల్లో డ్యాన్స్, స్పాట్ పెయిటింగ్ విభాగాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపినట్లు వెల్లడించారు. డ్యాన్స్ విభాగంలో హేమెంద్రి, మిధునప్రియ, జస్విత్రప్రియ, హర్షిణి, షణ్ముఖప్రియ, స్పాట్ పెయిటింగ్ విభాగంలో రోహిత్ లు మొదటి బహుమతి సాధించారు. శిక్షణ ఇచ్చిన డ్యాన్స్, డ్రాయింగ్ మాస్టర్లను, విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.





# బాధితులకు అపన్న హస్తం ముక్కా ఫౌండేషన్

## ప్రమాద బాధితులకి 50 వేలు అందజేత

**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** ఎవరైనా నాలుగు రూపాయలు సంపాదించుకుంటే తెలిసిన వారిని కూడా పలకరించే పరిస్థితి నేటి సమాజంలో అయితే తాము అనేక సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన దాంట్లో తమ ప్రాంతానికి ఎంతో కొంత ఖర్చు చేయాలని ఉద్దేశంతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి, ఆ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ముక్కారూపానంద రెడ్డి కుటుంబం పేదలకు ఆపన్న అందిస్తోంది. ప్రముఖ వ్యాపారవేత్త,టిడిపి నాయకులు ముక్కారూపానందరెడ్డి తమ సొంత నియోజకవర్గం రైల్వేకోడూరులో ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటుచేసిగత నాలుగైదు ఏళ్లుగా ఐదుమండలాలలోనూ అద్భుతమైన సేవా కార్యక్రమాలు ఇప్పటికే ఈ సేవా కార్యక్రమాల ద్వారా అనేకమంది లబ్ధి పొంది తమ సమస్యల నుండి గట్టెక్కారు. బుధవారం నాడు కూడా పుల్లంపేట మండలం అర్.గొల్లపల్లి కి చెందిన కిష్టం శివకుమార్ యాదవ్ కోడూరు పరిసర ప్రాంతాల్లో గత నాలుగు రోజుల క్రితం యాక్సిడెంట్ కి గురి అయ్యి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి చాలా సీరియస్‌గా ఉండడం, అమర్ హాస్పటల్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న అతని చికిత్స నిమిత్తం సుమారు 5 నుంచి 7 లక్షల వరకు ఖర్చవుతుందనీ తెలుసుకున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా సాయి వికాస్ రెడ్డి తమ ఫౌండేషన్ తరఫున స్వయంగా అమర హాస్పిటల్ కి వెళ్లి బాధితున్ని వారి కుటుంబాన్ని పరామర్శించి, 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్నవారు ఏ పార్టీ వారు, ఏ కులం వారు, ఏ మతం వారు అనే సంబంధం లేకుండా ప్రజాసేవే పరమావధిగా పేదలకు, బాధితులకు తామున్నా మంటూ చేయూతనందిస్తున్న ముక్కా కుటుంబాన్ని నియోజవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఇరగణబోయిన నాగేశ్వరావు, వెంకటసుబ్బారెడ్డి, రెడ్డి విజయ్ , సింగమాల రెడ్డయ్యా ,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కావారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ , సాలవ రమణ రాజు ,నాగేంద్ర, కిరణ్, అమృతల, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు

## మహిళ విద్యార్థినిలకూ అభినందన - కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష..



విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్..

**కడప మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయిలో పలు రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొన్న కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాల విద్యార్థినిలు ఎన్ ఎస్ ఎస్ వాలంటరీలు కే శ్రీవాణి, ఏ విష్ణు ప్రియలను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష, బుధవారం మహిళా కళాశాల నందు విద్యార్థులకు ప్రశంసా పత్రం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి అందించిన ప్రిన్సిపల్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ విభాగం, యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆదేశాల మేరకు జనవరి 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు కర్ణాటకలోని హొసదుర్గ నందు జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో కోటిరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినిలు కె శ్రీవాణి, ఏ విష్ణుప్రియలో పాల్గొన్నారు అని తెలిపారు, విద్యార్థులు విద్యతో పాటు సమాజసేవలోభాగస్వాములు కావాలని పేర్కొన్నారు, పలు రకాల సేవలకు జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా మహిళ కళాశాల నుంచి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం గర్వించదగ్గ విషయమని అభినందించారు, హొసగుడా నందు జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో వివిధ సాంస్కృత కార్యక్రమాలు సాంప్రదాయక అంశాలలో చురుగ్గా పాల్గొని అక్కడ అధికారుల చేత ప్రశంసలు అందుకున్నారని తెలిపి కోటిరెడ్డి మహిళా కళాశాల నుంచి విద్యార్థులకు అభినందనలు తెలిపారు, అలాగే యూనివర్సిటీ జాతీయ సేవాసమితిసమన్వయకర్తడాక్టర్ఎన్ వెంకట్రామిరెడ్డిమాట్లాడుతూభారతదేశంలో భిన్నత్వత్వంలో ఏకతత్వం వల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల కళాశాల నుంచి అనేకమంది వాలంటరీలు పాల్గొనడం గొప్ప విషయమని అభినందించారు, అనంతరం ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి విజయలక్ష్మి దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మనిషికి కావలసిన సేవాభావం కలిగి ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థినిలు తెలుసుకోవాలని తెలిపి, శ్రీవాణి, విష్ణు ప్రియల ను అభినందించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అక్క చెల్లెమ్మల కొరకు చేపట్టిన వైయస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసిగోవింద్ రెడ్డి ,బద్వేల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పరి పాలన సాగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి ముఖాల్లో ఆనందం చూడడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలంలో పాల్గొన్న పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు ముఖ్య అతిథులు చెక్కులు పంపిణీ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు పాలనకు నేడుజగనన్న పాలనకు మధ్య తేడా గమనించాలని మహిళలను కోరుతూ , రానున్న 2024 ఎన్నికల్లో మహిళలు అందరు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఆశీర్వదించి, అండగా నిలిచి మరోసారి ముఖ్య మంత్రిగా గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి , బద్వేల్ మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ రమణారెడ్డి , జిల్లా పిడి , ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , మండల ఉపాధ్యక్షులు సి. భాష , రాజశేఖర్ ,జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ , మండల సచివాలయ కన్వీనర్ కల్లూరి రమణారెడ్డి, డిసి యువసేన అధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి ,ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, ప్రభుత్వ అధికారులు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పొద్దుపు సంఘాలు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఎన్నో దశాబ్దాల సమస్యగా ఉన్న నరసరాంపేట, గాండ్ల వీధి, ధర్మాపురం పరిసర ప్రాంతాల మీదుగా ఉన్న గుంజేనేరు నదీ పరివాహక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి , ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, శ్రీనివాస కన్స్ట్రక్షన్ అధినేత పాటూరి శ్రీనివాసులరెడ్డి, చిట్వేలు మండల కన్వీనర్ చెవు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, సీనియర్ నాయకుల ఎల్వి మోహన్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, ఉప సర్పంచ్ తోట శివ సాయి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్ర, ఎంపీపీ చంద్ర, జడ్పిటిసి రత్నమ్మ, ఇరిగేషన్ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు , ఈఈ వెంకట్రామయ్య,జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్, డైరెక్టర్ ముజీబ్, పట్టణ కన్వీనర్ రమేష్,మాజీ ఎంపీపీ తమ్మిద తిరుపాలు, ఎంపీటీసీలు మహే శ్వర్ రెడ్డి, పుష్పలత, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## జిల్లా అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని జిల్లా అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి ఫైర్ ఆఫీసులో ఫైర్ ఆఫీసర్ గా పని చేస్తున్న బాల హుసేనయ్య పదవి విరమణ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై బాల హుసేనయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఏ ప్రాంతాల్లో పనిచేసిన ఆ ప్రాంతాలలోని గుర్తింపు, ప్రజల మన్ననలు అవే మనకు కిరీటాలని ఆయన అన్నారు. అగ్నిమాపకములో పనిచేయడం చాలా గొప్ప విషయమని రాత్రి,పగళ్ళు అనే తేడా లేకుండా ఎప్పుడు అగ్ని ప్రమాదాలు జరిగినా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేసి కొన్ని ప్రాణాలను కాపాడేది అగ్నిమాపక సిబ్బంది అని కొనియాడారు. అంతేకాకుండా కొన్ని సమయాలలో వంట గదిలో గ్యాస్ పేలితే ఆ కుటుంబ సభ్యులను ప్రాణాలతో సురక్షితంగా కాపాడే బాధ్యత అగ్నిమాపక సిబ్బందికి ఉంటుందని ఆయన కొనియాడారు. అనంతరం భార్యాభర్తలను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి, కలకడ, కడప, రాజంపేట,పోరుమామిళ్ల, రైల్వే కోడూరు ఫైర్ ఆఫీసర్లు హాజరయ్యారు. వెంకటరామిరెడ్డి, సుభహాన్, నాగేశ్వరరావు, సునీల్ ,సాయి చంద్ర అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బత్యాల సమక్షంలో వైకాపాను వీడి టిడిపిలో చేరిన 25 కుటుంబాలు



**నందలూరు మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చంగల్ రాయుడు సమక్షంలో వారి చేతుల మీదుగా కండువా వేయించుకుని బుధవారం నాడు రాజంపేట టిడిపి కార్యాలయం నందు నందలూరు మండలం చుక్కాయపల్లి గ్రామస్తులు చుక్కా నరసింహులు, చుక్కా కోటయ్య గారి ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు చుక్కా శ్రీనివాసులు, తోకల వెంకటేష్, తోకల వెంకటయ్య, తోకల శ్రీనివాసులు, కడప వెంకటయ్య, కోనేటి సుబ్బరాయుడు, చుక్కా పెద్దవెంకటేష్,చుక్కా చిన్నవెంకటేష్ ఇంకా దాదాపు 25 కుటుంబాల పైన స్వచ్ఛందంగా వైకాపాను వీడి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వైకాపా ను వీడి టిడిపిలోకి చేరిన శ్రేణులు మాట్లాడుతూ వైకాపా నాయకులు మమ్మల్ని మాయమాటలు చెప్పి ఆ సమస్యలను కూడా పెడచెవిన పెడుతూ సుమారు నాలుగు సంవత్సరాల ఏడు నెలలు కాలయాపన చేశారని., ఎంతసేపు వైకాపా నాయకులు వారి స్వార్థాన్ని చూసుకుంటూ భూకబ్జాలు, అక్రమ ఇసుక మాఫియా, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని వారి తీరు చెప్పిన మాయ మాటలు ఇక మేము వెళ్ళాము అని వైకాపా నాయకుల పై పూర్తిగా నమ్మకం కోల్పోయామని అందుకే వైకాపాను వీడి టిడిపిలోకి బత్యాల సమక్షంలో చేరామని తెలిపార ఈ కార్యక్ర మంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాబోవు 2024 శాసనసభ ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా నగరానికి కు చెందిన కే సుబ్రహ్మణ్య శర్మ బుధవారం విజయవాడలోనే ఆంధ్ర రత్న భవన్ లో ఆంధ్రప్రదేశ్ సిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డి సమక్షంలో దరఖాస్తు చేసుకున్నారు. కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ జానకి రామకృష్ణ, పటాన్ మహమ్మద్ రఫీ, సుబ్బరాయుడు, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



# క్వాటర్ ఫైనల్ కబ్బడి పోటీలను ప్రారంభించిన పోతుకుంట రమేష్ నాయుడు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేటలోనిఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జరుగుతున్న 67 జాతీయఅండర్ 14 బాలికల కబడి పోటీల లో భాగంగా బుధవారం క్వాటర్ ఫైనల్పోటీలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ విజన్స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడుముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులనుపరిచయం చేసుకున్నారు. మొదటగా హర్యానా యూపీ జట్ల మధ్యమొదటి క్వార్టర్ ఫైనల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు మాట్లాడుతూ మన రాజంపేటలోఎంతోప్రతిష్టాత్మకంగాజాతీయస్థాయికబడిపోటీలు నిర్వహించడం చాలా శుభ పరిణామంమనందరికీ గర్వకారణం అని తెలిపారు. గతంలో కూడా ఇక్కడ జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించి రాజంపేటకు మంచి పేరుతీసుకొచ్చారని చెప్పారు. రాజంపేటలో జాతీయ స్థాయిక్రీడలు నిర్వహించడంపట్ల స్థానిక క్రీడాకారులు ఇన్స్పైర్ అయి భవిష్యత్తులో జాతీయ రాష్ట్రస్థాయిలోకూడా రాణించడానికి వీలుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐపిభానుమూర్తి రాజు, మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా,రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా అధికారులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పీఈటీలు,కోచులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వీర జవాన్ జ్ఞాపకర్థం సందర్బంగా అన్నదాన కార్యక్రమం

## జే.బి.వి.యస్. ది ప్రిజర్వర్ సేవ సమితి..



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** జే.బి.వి.యస్. ది ప్రిజర్వర్ సేవ సమితి అధ్వర్యంలో సైనిక దళంలో వీరమరణం పొందిన సురేంద్ర జ్ఞాపకార్థం సందర్భంగా ఆయన పుట్టినరోజు నాడు కడప స్థానిక రిమ్స్ హాస్పిటల్ నందు వారి స్నేహ బృందం చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ఆర్మీ లో విరమరణం పొందిన ఆ జవాన్ ఆత్మ శాంతించాలని, ఈ అన్నదాన కార్యక్రమం తమ స్నేహితులు చేయడం ఆనందదాయకం అని అనారు. తన స్నేహితులైన గోపి, పావని,శ్రీకాంత్, ప్రిధ్వి, విజయ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణా త్యాగం చేసిన తన స్నేహితుని చూసి గర్విస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సోలమన్, లక్ష్మి కాంత్, సోహెబ్, మునివార్ధన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్‌గా గంగాధర్ రెడ్డి కొనసాగింపు



**పులివెందుల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్‌గా పులివెందులకు చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు హాల్ గంగాధర్ రెడ్డిరెండవ సారి నియమితులు అయ్యారు. బుధవారంఉదయం విజయ వాడ లోని సివిల్ సప్లైస్ రాష్ట్ర కార్యాలయంలో ఎం.డి వీర పాండ్యన్ ఐఏఎస్ నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా హాల్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి రెండవ సారి రాష్ట్ర డైరెక్టర్ గా నియమించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు ఎంపీ అవినాష్ రెడ్డికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డికి మరియు వైఎస్ కుటుంబానికి జీవితకాలం వైయస్సార్ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తూ రుణ పడి ఉంటాననీ ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి తెలియచేశారు.

# ఉచిత మెగా పశువైద్య శిబిరం




**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలంలోని కదిరి వారి పల్లె గ్రామంలో ది ఇండియా సిమెంట్ లిమిటెడ్ యర్రగుంట్ల వారి ఆధ్వర్యంలో బుధవారం అనుభవజ్ఞులైన డాక్టర్ల సమక్షంలో ఉచితంగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్మాగార హెచ్ఆర్ హెడ్ నాగిరెడ్డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజా మనోజ్ కన్నా ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువుల యజమానులకు పశువుల పట్ల వహించవలసిన పలు సూచనలు సలహాలు తెలియజేశారు.పశువులకు పల టీకాలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పశు వైద్య నిపుణులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్లు జ్యోతి సుస్మిత సునీల్ కుమార్ రెడ్డి మల్లికార్జురెడ్డి అనుభవిజ్ఞులైన సిబ్బంది ఈ ఉచిత పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

## వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ..

**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో అక్రమ మద్యం బాటిలను పట్టుకున్న వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు వల్లూరు మండలం దిగువపల్లి గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసిఅక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని 48 బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం మండల పరిధిలో ఎక్కడ అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు..



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 40 కుటుంబాలు చేరిక



**మైదుకూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాచుపల్లి రామచంద్ర నాయుడు, బసిరెడ్డి కొండారెడ్డి, నక్క నాగేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ ,తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరు లో నివాసం నందు మైదుకూరు మండలం తువ్వపల్లి పంచాయతీ తువ్వపల్లి ఎస్సీ కాలనీ ,కటిక్రింద పల్లె , జాండ్లవరం గ్రామాలకు చెందిన. మాకిరెడ్డి సుబ్బారెడ్డి ,మాజి సర్పంచ్ వెంకటయ్య , కోట బాల నారాయణరెడ్డి, యనమల చంద్రశేఖర్ రెడ్డి,నక్కా సుబ్బ రామి రెడ్డి , కోరిఘం శ్రీరాములు ,కోరిఘం రఘురాం, కంచర్ల వెంకట రమణ, కాలువపల్లి పుల్లయ్య , తాతయ్య గార్ల తెల్ల వెంకటయ్య , కాలువపల్లి సన్నా ,ముత్తిగాళ్ల వెంకటేష్ ,కాలువపల్లి గంగయ్య , కాలువపల్లి నడిపయ్య ,పొదిలి యేసయ్య , కాలువపల్లి లక్ష్మయ్య నాగబూసిగళ్ల రమణయ్య , బాలిగాండ్ల పెంచలయ్య , ముళ్లపాటి తిరుపాల్, కాలువపల్లి శ్రీకాంత్ కోరిఘం ప్రసాద్, నాగ బూసిగళ్ల ప్రతాప్ కొరిగం ప్రంచ చెస్ వీరితో పాటు మరికొందరు ప్రొద్దుటూరు సుధాకర్ యాదవ్ సార్ నివాసం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమయ్య, చాపాడు మండల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి. శెట్టి పల్లె సుబ్బరాయుడు, కిషోర్, నాగమోహన్, శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.

# క్రమశిక్షణ, నిబద్ధత ఉన్నత స్థానానికి సోపానాలు

## – ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు




**వేంపల్లె మేజర్ న్యూస్:** క్రమశిక్షణ, నిబద్ధత ఉన్నత స్థానానికి సోపానాలని.. ప్రతి ఒక్కరూ వాటిని అవలంభిస్తూ ఆదర్శంగా నిలవాలని వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు సూచించారు. బుధవారం పట్టణ పరిధిలోని మదీనపురం కాలనీ నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న వివిధ సేవ కార్యక్రమాల ముగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి, విద్యా వాలంటీర్లు కలిసి ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్య, వైద్యం, ఉపాధి,ఆరోగ్యం,పర్యావరణం, మొక్కలు పెంపకం, పరిసరాల పరిశుభ్రత, ఆర్థిక సాధికారత, ప్రజల జీవన ప్రమాణాలు, బాల్య వివాహాలు అరికట్టడం, వాటి వల్ల కలిగే నష్టాలు, సామాజిక సేవా తదితర అంశాలపై అధ్యయనం చేసి, ప్రజలకు అవగాహన కల్పించేందుకుకృషిచేశారు. ఈ ప్రిన్సిపాల్ మాట్లాడుతూవిద్యావాలంటీర్లువివిధ అంశాలపై నిబద్ధతతో పని చేశారని..ప్రజలకు చేరువ య్యారని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు అందించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగేచక్కటిప్రతిభ కనబరచిన విద్య వాలంటీర్లకు బహుమతులు, ప్రోత్సాహక సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, పిహెచ్సి హెల్త్ కోఆర్డినేటర్ బసవయ్య, ఉర్దూ స్కూల్ హెచ్ఎం కరిముల్లా, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధ్యా, ఉపాధ్యాయకేతర బృందం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సేవలు మరువలేనివి

## పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు – సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



**కడప బ్యూరో మేజర్‌న్యూస్:** కడప దాదాపు 35 సం ల నుండి 40 సంల పాటు అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని వారిసేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నెలాఖరున పదవీ విరమణ పొందిన కమాండ్ కంట్రోల్ ఎస్.ఐ కె.ఓబయ్య, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కె.ఓబుల్ రెడ్డి (ఏ.ఆర్.హెచ్.సి 231) లను జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నందుకు పోలీసుశాఖతరపునకృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగాఉంటూవిధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. పదవి విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. మరో పదేళ్ళ పాటు మీ అనుభవాలను సమాజానికి అందించాలని కోరారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించాలని జిల్లా ఎస్.పిసూచించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఆర్.ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శివరాముడు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు..

## బద్వేలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయ జ్యోతి...



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు కలసపాడు కు చెందిన ఎన్ డి విజయ జ్యోతి పేరు ఖరారు అయినట్లు తెలిసింది. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లో కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే వారిని ఎంపిక చేసే క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, పిసిసి, వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ ఏ సత్తార్ , కడప కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలసి విజయవాడలో కడప జిల్లాలో పోటీచేసే అభ్యర్థుల విషయమై కసరత్తు చేశారుఈ సందర్భంగా గతంలో కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ శాతం ఓట్లతో అప జయం పాలైన విజయ జ్యోతి బద్వేల్ నియోజక వర్గ అభ్యర్థిగా నియమించనున్నట్లు తెలిసింది గతంలో 2014 శాసనసభ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి అతి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన ఎన్ డి విజయ జ్యోతికి బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో బంధు వులు స్నేహితులు పలువురు అభిమా నులు ఉన్నారు వృత్తిరీత్యా రాయలసీమ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా , కలసపాడు పోరుమామిళ్ల ,బద్వేల్, కాశి నాయన తదితర ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో అత్యధిక ఓటుబ్యాంకు ఉందని మేధావులు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు ప్రస్తుతం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జెండాఎగుర వేసేందుకు చైతన్యవంతులైన ప్రజలు ఓటర్లు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైయస్ షర్మిల పిసిసి బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న అభిప్రాయంజిల్లా ప్రజలను బలంగా నాటుకున్నట్లు తెలుస్తుంది . కాంగ్రెస్ పార్టీలో పలు పార్టీల నుండి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది కాబట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించవచ్చు అని చెప్పి నియోజకవర్గ మండల గ్రామస్థాయిలో ప్రజలుమేధావులుపార్టీ కార్యకర్తలు సానుభూతి పరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నేరేడు కొండ రాయుడుకి ప్రత్యేక పూజలు...

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం జింజరపెంట పంచాయితీ సమీపంలోని నేరేడు కొండ రాయుడు స్వామివారికి బుధవారం వేకువ జామున ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సేవలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వందలాదిమంది అనుచరులతో కాలినడకన నేరేడు కొండ రాయుడు స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు జరిపారు. కొండపై వెలిసిన నేరేడు కొండ స్వామివారి ఆలయానికి దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గమనించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు కృషి చేశారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున చెక్కభజనలు, కోలాటాలు, ప్రత్యేక వాయిద్యాలతో నేరేడు కొండ రాయుడు ఆలయ ప్రాంతం మారుమ్రోగింది. ఆయన వెంటఎంపీపీఅనసూయనారాయణరెడ్డి, మండలం లోనివైకాపాసర్పంచులు,ఎంపీటీసీలు,పెద్దిరెడ్డి అభి మానులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఊరేగింపుగా వస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి.

## నగర కమిషనర్‌గా రామకృష్ణయ్య

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం కమిషనర్‌గా రామకృష్ణయ్య బాధ్యతలు చేపట్టారు. గిద్దలూరు కమిషనర్ గా పనిచేస్తూ యర్రగుంట్ల కమిషనర్‌గా బదిలీపై వచ్చినా ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం, నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమంలో మొదటి విడతలో ఎంతమందికి కంటి అద్దాలు వచ్చినవని ఎంతమందికి పంపకాలు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. రెండో విడతలో అవసరమైన ప్రతి ఒక్కరికిఅందేలాచూడాలనిఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనాథ్ రెడ్డికి సూచించారు.



## బాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన పంతగాని



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బాబు నాయుడుని మర్యాద పూర్వకంగా రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ వారి నివాసంలో కలిశారు.ఆ మండలంలో సమస్యలు గురించి చర్చించారు. అనంతరంఅరుధంతి వాడ కి చెందిన ప్రజలు కూడా నరసింహ ప్రసాద్ కలసి అక్కడ సమస్యలు గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, హరి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### బీజేపీ మండల అధ్యక్షులు గాడి భాస్కర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** బీజేపీతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు గాడి భాస్కర్ అన్నారు.పార్టీ ఆదేశాల మేరకు బుధవారం ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల శాఖ తరఫున గాడి భాస్కర్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి,దుగ్గనపల్లి మరియు నర్సారెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి కరపత్రాలు పంపిణి చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కమలాపురం కన్వీనర్ చంద్రమోహన్ రెడ్డి,కో కన్వీనర్ భరత్ రెడ్డి,చెన్నూరు,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ప్రభు,శ్రీనివాసరాజు, చెన్నూరు మండలం ఉపాధ్యక్షులు గంగాధర్,కిసాన్ మోర్చా కమలాపురం కన్వీనర్ వీర ప్రతాప్,యువ నాయకులు కాశి, శివ,కాశి విశ్వనాథ్,ప్రశాంత్ చింతకొమ్మదిన్నె మండల అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పురపాలక పరిధిలో టిడిపి ఇంచార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" పథకాలను కరపత్రాలతో శ్రీనివాసంలో బుధవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేసిన ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి సతీమణి మౌనిక, అక్క హరిత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 14 వార్డ్ మస్తాన్ గోలే, కోగోటం నాయబ్,9. కరీముల్లా,గఫ్ఫార్, హాజి వల్లి, సయిాద్ బాషా,నూర్,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్,కడపపార్లమెంట్అధికారప్రతినిధిఆవుల దస్తగిరయ్య,9 కరీముల్లా,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవర%శీ% గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్,6వార్డు మైనార్టీ పుల్లారెడ్డి నరసింహారెడ్డి నాయకుడు కమాల్ భాష, ద్వారకా నగర్ కిట్టు , ద్వారకా నగర్ సుధాకర్ యాదవ్ ,ఆర్.శ్రీనివాసుల రెడ్డి, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, హెూటల్ మధు,టిడిపి నాయకులుకార్యకర్తలునందమూరిఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఆర్టీడి ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బొజ్జవారిపల్లెలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా చివరిరోజైనా ఏడవ రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చే, స్పెషల్ సర్వే ఆఫ్ యూత్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు 32 ప్రశ్నలతో కూడిన ఫార్మేట్ ను అధికారిక విద్య లేదా సాధారణ ఉద్యోగం లేని15-29 సంవత్సరముల వయస్సు గల కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ క్యాంపు ముగింపు సందర్భంగా ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడు రోజులు జరిగిన వివిధ సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చాలా చక్కగా తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించారని ప్రశంసిస్తూ వైవీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ వారిచ్చిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, సచివాలయ సెక్రెటరీ రామాంజనమ్మ, డిజిటల్ అసిస్టెంట్, స్థానిక పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం , ఉపాధ్యాయుడు భద్రయ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని ఈ క్యాంపును విజయవంతంగా ముగించారు.

## ములకలచెరువు నూతన ఎస్సైగా సి తిప్పేస్వామి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువునూతన ఎస్సైగా సి.తిప్పేస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై గాయత్రి బదిలీపై రాయచోటికి వెళ్లారు. ఎస్సై సి. తిప్పేస్వామి బాధ్యతలు స్వీకరి ంచిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు కృషి చేస్తామన్నారు.ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలపై ప్రజలు నేరుగా తనను కలసి విన్న వించ వచ్చునని తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది ఎస్సై కు ఘన స్వాగతం తెలిపారు.

## వికసిత ఫౌండేషన్ టైలరింగ్ కేంద్రాన్ని సందర్శించిన పెరుగు ప్రభాకర్ యాదవ్

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని వికసిత ఫౌండేషన్ కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించిన అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వ్యవ స్థాపక అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని దాదాపుగ 500 మందికి పైగా మహిళలకు నైపుణ్యంగల టైలర్స్ ని పెట్టి ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పించి, ప్రొద్దుటూరులోఏదోఒకసేవాకార్యక్రమం చేస్తూ అన్నపూర్ణేశ్వరి దేవి బిరుదుతో శూలంలక్ష్మీదేవినిఅమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యులు శూలం లక్ష్మీదేవిని సన్మానించారు.ప్రభాకర్ యాదవ్ తన కుమార్తె పెరుగు భవిష్య యాదవ్ పుట్టినరోజుఫిబ్రవరి 4వ తేదీన 3 కుట్టుమిషన్లు అందజేస్తాను చెప్పడం చాలా సంతోషమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ ప్రొద్దుటూరుఅధ్యక్షురాలుభారతి,టీచర్ దేవిక ,సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు.



## ముగిసిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

### గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సంక్రాంతి సందర్భంగా మాధవరం-1 పంచాయతీలోని పార్వతీపురం గ్రామంలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ బుధవారం ముగిశాయి. రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులురెడ్డిల సహకారంతో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. మొదటి విజేతగా నిలిచిన మాధవరం-1 టీంకు నగదు బహుమతిని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి సహకారంతో రూ. 50 వేలు, రెండవ విజేతగా పార్వతీపురం టీం గెలుపొందగా నగదు బహుమతిని వైసీపీ మండల నాయకులు ఉపాసి రమణారెడ్డి సహకారంతో రూ. 30 వేలు మూడవ బహుమతి విజేత పాలకొండ్రాయుని పల్లె టీంకు వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి సహకారంతో నగదు బహుమతి రూ.15 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, మండల వైసీపీ యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు, డిప్పు సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, ఆలం చైతన్య తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్

**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## ఎండి మస్తాన్ ను పరామర్శించిన రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు...



**బి.కొత్తకోట. మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీ కి చెందిన టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ ఎండి మస్తాన్ ఇటీవల అంగళ్లు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బుధవారం బి. కొత్తకోటలోని ఆయన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, టీడీపీ నాయకులు ఖాన్, బావజాన్, నాగరాజు, శివకుమార్ లు ఎండి మస్తాన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆయనకు మనోధైర్యాన్ని ఇచ్చారు.

## లింగాల మండలంలో ఆడుదాం ఆంధ్రలో క్రికెట్ మొదటి స్థానం

**లింగాల మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలంలోని ఆడుదాం ఆంద్ర కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర జరిగిన పోటీలల్లో లింగాల మండలంనకు సంబంధించిమొదటి స్థానం, క్రికెట్ కోమన్నోతల సచివాలయం సంబంధించి ఎగువపల్లి టీం విజయం సాధించారని ఆయన అన్నారు.మరియు వాలీబాల్ మొదటి స్థానం సాధించారు.రెండవ స్థానము,కబడ్డీ మరియు బ్యాడ్మింటన్ నందు మూడవ స్థానము వచ్చినవి. ఆయన తెలిపారు. మునుముందు ఇలాంటి కార్యక్రమాల్లో మొదటి స్థానం సాధించి లింగాల మండలానికి మంచి పేరు సాధించాలని ఆయన అన్నారు అలాగే యూత్ ఉత్సాహంగా ఉన్నారని ఎంపీడీవో సురేంద్రనాథ్ వారిని అభినందించారు.



## నందలూరు మండల సమావేశంలో రసబస



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నందలూరు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాని ప్రజా ప్రతినిధులు.బుధవారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి చిన్నాన్న అయిన ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన కొనసాగిన సమావేశం...మండలంలోని సర్పంచులు, 5 మంది ఎంపీటీసీలు లేకుండా కొనసాగిన సర్వసభ్య సమావేశం....గొల్లపల్లెలో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలపై కో ఆప్షన్ సభ్యుడు కలీం, ఎంఈఓ మధ్య వాగ్వాదం...ఇరువురికి సర్ది చెప్పిన ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి..ఈ కార్యక్రమం లో మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రాయచోటి మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాస రావు



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రాయచోటి మున్సిపల్ కమీషనర్ గా పి. శ్రీనివాస రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కమీషనర్ ఛాంబర్ నందు భాద్యతలు తీసుకున్న అనంతరం మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈయన గతంలో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ లో విధులు నిర్వర్తిస్తూ బదిలీ పై రాయచోటి మున్సిపాలిటీకి కమిషనర్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులు పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుకు శక్తి వంచన లేకుండా సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు.


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి



## ఆకేపాటి దాతృత్వం పదిమందికి ఆదర్శం

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు లక్షలు విలువచేసేవాహనం వితరణ

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేల శాఖకు శాంతి రథం కోసం నాలుగు చక్రాల వాహనాన్ని చిట్వేలి శాఖ ఉపాధ్యక్షులు ఆకేపాటి వెంకటరెడ్డి బుధవారంవితరణగా అందించారు. స్థానిక సాయి వికాస్ పాఠశాలలను జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి తల్లిదండ్రులు కీర్తిశేషులు ఆకేపాటి కృష్ణారెడ్డి, ధర్మపత్ని తిరుమలమ్మ జ్ఞాపకార్థంగా వాహనాన్ని వితరణగా సభ్యులకు వెంకట రెడ్డి అందించారు.అనంతరం దాత హృదయం చాటిన వెంకటరెడ్డిని సభ్యులు శాలువా పూలమాలతో సత్కరించి అభినందించారు. ఆకేపాటివెంకట్‌రెడ్డిమాట్లాడుతూ మండలం లోని ఎంతోమంది పేద ప్రజలు కు ఏదో ఒకరకంగా వారికి సేవ చేయాలనే లక్ష్యంతో వాహనాన్ని వితరణగా ఇవ్వడం జరిగిందని చిట్వేలి లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అనేక రకాల సేవా కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా ఉండడం తన వంతు సహాయంగా ఏదో చేయాలని సంకల్పించి ఇలాంటి చర్య తీసుకోవాల్సి వచ్చిందని భవిష్యత్తులో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అత్యంతసమర్థవంతంగాకార్యక్రమాలు చిట్వేలిమండలంలో నిర్వహిస్తుందని అందుకు తన చేతనైనంత సహాయంచేయడంజరుగుతుందనిఆయన అన్నారుఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాయిరాం, కార్యదర్శి మునిరావు, గౌరవ డైరెక్టర్ సభ్యులు ఉమామహేశ్వర్ రెడ్డి, తిరుమల విశ్వనాథం, రంగారెడ్డి, వీరాంజనేయ రాజు, శ్రీనివాసులు రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుమలరెడ్డయ్య,రోళ్ళ మోహన్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కాలేశా, సి హెచ్ ఎస్ సభ్యులు ఇంతియాజ్ అహ్మద్, శివారెడ్డి , దేమమాచపల్లి వెంకటరెడ్డిపెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలింపు



మాట్లాడుతున్న సిఐ తమ్మిశెట్టి మధు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పోలీసులు గంజాయి స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. మంగళవారం ములకలచెరువు,పిటీఎం మండలాలపరిధిలోనిసంద్రడివి మార్గంలో సుమారు 80 కిలోల గంజాయినీ ములకలచెరువు పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన విధితమే. అయితే ములకలచెరువు సీఐ ఆధ్వర్యంలో పోలీసులు ఐదు బృందాలు ఏర్పడి గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేశారు. విశాఖ నుంచి తిరుపతి, నెల్లూరు, మదనపల్లి, బి.కొత్తకోట,పిటిఎం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి, చేలూరు తదితర ప్రాంతాలలో ముమ్మర గాలింపు చేపట్టినట్లు సీఐ మధు తెలిపారు.

## టిడిపి సభ్యుడికి జ్ఞాపికను అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల పి ఏ ప్రసాద్



వీరబల్లి మేజర్ న్యూస్ : మన టిడిపి యాప్ లో రాజంపేట నియోజకవర్గం వీరబల్లి నుండి నేతి రమేష్ బాబు యాక్టివ్ గా పనిచేస్తున్నట్లుగా పార్టీ గుర్తించి ఐటీడీపి అసెంబ్లీ అధ్యక్షుడు మోదుగుల హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుదువారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ,తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేటనియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అందుబాటులో లేనందున వారి ఆదేశానుసారం వారి పి ఏ ప్రసాద్ చేతుల మీదుగా బంగారు వర్ణంలో ఉన్న సైకిల్ ను పార్టీ సింబల్తోకూడినజెండానుజ్ఞాపికగా అంద జేశారు.ఈ సందర్భంగా వారు గౌరవ ఇంఛార్జ్కి ప్రత్యేక దన్యవాదాలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజకీయంగా ఎదగడానికి పలు సూచనలు ఇస్తూ కార్యకర్తలను ఉత్సేజ పరుస్తు పనిచేసేవారిని గుర్తించి పలు పోత్సహాలు అందిస్తూ పార్టీలో పనిచేసే వారికి సరైన గుర్తింపునిస్తున్న గౌరవ తెదేపా జాతీయ అధ్యక్షులుచంద్రబాబు నాయుడు ,యువనాయి కులు నారా లోకేష్కి ,జిల్లా అధ్యక్,ఇన్చార్జ్ బత్యాల చెంగల్రాయిడుకిప్రత్యేకధన్యవాదాలు తెలియ జేశారుకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగారెడ్డిపల్లిలో బ్రియాన్ టీ స్పెషాలిటీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం లోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో మదర్ తెరెసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్త రవి ప్రకాష్ రెడ్డి కుమారుడైన గిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవి ప్రకాష్ రెడ్డి వారి కుమారుడు ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల మండలాలైన కాశినాయన, కలసపాడు , బి. కోడూరు పోరుమామిళ్ల గ్రామాలలో ఉన్న ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నామని వారు తెలిపారు. ప్రతి వారానికి రెండు మెడికల్ క్యాంపు చొప్పున నాలుగు మండలాలలో సంవత్సరానికి 100 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టా మన్నారు. బుధవారం లింగారెడ్డి పల్లి గ్రామంలో మదర్ తెరెసా ఫౌండేషన్



తరపున 150 మందికి బిపి, షుగర్ ,ఆయాసం, ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, గ్యాస్ ట్రబుల్, వచ్చిన వారికి వైద్య పరీక్షలు ఉచితంగా చేసి అందుకు సంబంధి ంచిన మందు లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో కలసపాడు మండల సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి, మదర్ తెరెసా ఫౌండేషన్ బ్రియాన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గిరి ప్రణీత్ రెడ్డి,సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : ఆర్ఐపిఈ భానుమూర్తి రాజు



**అన్నమయ్య బ్యూరో, మేజర్న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆర్ఐపి భానుమూర్తి రాజు పేర్కొన్నారు.బుధవారం రాజంపేట పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ నందు అండర్ 14 జాతీయ బాలికల కబడ్డీ ప్రీ క్వాటర్ ఫైనల్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐపి భానుమూర్తి రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు.బుధవారం కబడ్డీ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లు ప్రారంభం మయ్యాయి.ఇందులో మొదటి మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 1 లో చతిస్ ఘడ్ ,వెస్ట్ బెంగాల్ ల మధ్య ప్రారంభం అయ్యాయి .ఈ మ్యాచ్ లో చతిస్ ఘడ్ 41 పాయింట్స్ తేడా తో గెలిచింది 2 మ్యాచ్ కోర్ట్ నెంబర్ 2 లో ఉత్తరప్రదేశ్ మరియు హిమాచల్ ప్రదేశ్ ల మధ్య ప్రారంభం అయ్యాయి .ఈ మ్యాచ్ లో ఉత్తరప్రదేశ్ 12 పాయింట్స్ తేడా తో గెలిచింది .3 మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 3 తమిళ నాడు గుజరాత్ ల మధ్య ప్రారంభం అయ్యాయి .ఈ మ్యాచ్ లో తమిళనాడు 16 పాయింట్స్ తేడా తో గెలిచింది.ప్రి క్వార్టర్ ఫైనల్స్ లో తర్వాతి మచ్ ల వివరాలు4 మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 1 లో విద్యాభారతి హర్యానా ల మధ్య ప్రారంభం అయినవి ఈ మ్యాచ్ లో హర్యానా 37 పాయింట్స్ తేడా తో గెలిచింది.5 మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 2 లో





ఢిల్లీ తెలంగాణా ల మధ్య ప్రారంభం అయినవి .ఈ మ్యాచ్ లో ఢిల్లీ 22 పాయింట్స్ తేడా తో గెలిచింది. 6 మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 3 లో రాజస్థాన్ మరియు బీహార్ ల మధ్య ప్రారంభం అయినవి ఈ మ్యాచ్ లో రాజస్థాన్ 7 పాయింట్స్ తేడాతో గెలిచింది .7 మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 1 లో పంజాబ్ మరియు ఉత్తరాఖండ్ ల మధ్య ప్రారంభం అయినది. ఈ మ్యాచ్ లో పంజాబ్ 4 పాయింట్స్ తేడాతో గెలిచింది.8 మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 2 లో కేరళ మరియు మహారాష్ట్ర ల మధ్య ప్రారంభం అయ్యింది. మ్యాచ్ లో మహారాష్ట్ర 32 పాయింట్స్ తేడాతో గెలిచింది .

## మృతునికి నివాళులు,అర్పించిన బిజెపి యువ నాయకులుజై భరత్ రెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** కౌలూరిరామచంద్ర రెడ్డిఆ కాస్మాత్తుగ గుండెపోటుతో మరణించడంతో స్థానిక బిజెపి యువ నాయకులు జై భరత్ రెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీల ద్వారా అనేక కార్యక్రమాలు చేశారని మంగంపేటకు పెద్ద దిక్కుగా వ్యవహరించే వారిని ఈయన లేని లోటు తీరని ఆయన అన్నారు, ఉప సర్పంచి కౌలూరి మధుసూదన్ రెడ్డి, అంబికా రవి, అమరేశ్వర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు,



## అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టిన ముటింబాకు అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా అబిషిక్త్ కిశోర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడు తూరాయలసీమలోని అన్నమయ్య జిల్లాలోకలెక్టర్గాబాధ్యతలు చేపట్ట డం చాలా సంతోషంగా ఉంది అన్నా రు.జిల్లా నుంచి బాధ్యతగా పని చేస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాల న్నిటిని ప్రజల్లోకి తీసుకునివెళ్తాం అని చెప్పారు.గత రెండు సంవ త్సరాల నుంచి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తుంది అని అభివృద్ధిని అలాగే యధావిధిగా కొనసాగిస్తామన్నారు.రాబోయే ఎన్నికలను సజావుగా జరిపేందుకు కృషి చేస్తాం అన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాన న్నారు.స్పందన కార్యక్రమాన్ని సీరియస్గా తీసుకుంటూ ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకోవడానికి ప్రయత్నం చేసి, ఆ సమస్యలను పరిష్కరించాడనికి జిల్లా యంత్రాంగం సమిష్టి కృషి చేస్తుంది అన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరిక



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందినవైకాపా నాయకులు, వారి అనుచర వర్గం పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో తెలుగుదేశంపార్టీ లో చేరిక మైదుకూరు నియోజక వర్గం మైదుకూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన మాబు ఉసేన్,ఉసేన్ వల్లి, మహమ్మద్ ఉసేన్,బషీర్ భాష,రఫీ,మస్తాన్,ఆసీఫ్ తదితర వారి అనుచర వర్గం సుమారు 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ లో మోదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తో పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని,పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరడమైనది.వార్డు లో త్రాగునీరు సమస్య,సిమెంట్ రోడ్ సమస్య,డ్రైనేజీ ని తెదేపా ప్రభుత్వం ఇచ్చిన వెంటనే నెరవేస్తానని హామీ ఇవ్వ డం జరిగినది.కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు, జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్ర, ధనపాల జగన్,బియన్. శ్రీనివాసులు, బియన్. శ్రీనివాసులు, కటారి కృష్ణ, బీబీ సుధా, ఏపీ రవీంద్ర,పాలమాబు, మారుతి, కుర్ర రాధ, సుబ్బారెడ్డి, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



రైల్వే కోడూరు పట్టణంలో కడప, చెన్నై ప్రధాన జాతీయ రహదారిలో కోకిల బార్ రెస్టారెంట్ వద్ద హైదరాబాద్ చెందిన వాహనం బుధవారం తిరుపతి నుంచి వెళుతున్న కారు, కోడూరు నుంచి పల్లెలకు వెళ్తున్న ఆటోని డీకొనడంతో ఆటోలో ఉన్న ఇద్దరికీ గాయాలయ్యాయి.తృటిలో ప్రాణాపాయాలు తప్పినవని స్థానికులు చెబుతున్నారు.అనంతరం గాయ పడిన వారిని డాడీస్థానికులు ప్రథమ చికిత్స కోసం గాయపడిన వారిని రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిప్యూటీ తాసిల్దార్కు విద్యార్థి యువజన సంఘం వినతి పత్రం అందజేత



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్న్యూస్:** టెట్ పాస్ అయిన అభ్యర్థులకు విద్యా వాలంటీర్ల గా కేటాయించి, టెట్ , డీఎస్సీ కలిపి నిర్వహిం చాలనిడిప్యూటీ తహసీల్దార్ మనో హర్ రెడ్డికి పిఎస్వైఎఫ్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి మాట్లాడుతూ 2022 వ సంవత్సరంలో టెట్ రాసిన అభ్యర్థులు చాలామంది మెరిట్ ర్యాంకులతో పాస్ కావడం జరిగింది ఎస్సీ ఎస్టీలకు విద్యా వాలంటరీ కేటాయించాలని ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి జరుప బోయే టెట్ ఎంట్రెన్స్ ఫీజును కూడా తీసివేయాలని టెట్ డీఎస్సీ రెండు కలిపి ఒకేసారి నిర్వహించాలని ఎలక్షన్ రాకముందే పరీక్ష ఫలితాలను విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ సమస్యను తీర్చాలని ఈ ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది . ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు ఉద్యాన అధికారుల సలహాలు పాటించాలి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మామిడి తోటల రైతులు ఉద్యానవన అధికారి సలహాలను తప్పనిసరిగా పాటించాలని బద్వేల్ ఉద్యానవన అధికారి జయభరత్‌రెడ్డితెలిపారు. సిద్దవటం మండలంలోని జ్యోతి, పొన్నవోలు, వంతాటిపల్లి, ఎస్. రాజంపేట గ్రామాల్లోని మామిడి తోటలను ఆయనబుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ఏడాది రాత్రి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వల్ల మామిడిలో పూత కొంత ఆలస్యంగా వస్తుందన్నారు. మామిడి రైతులు నిపుణుల సలహాల మేరకు పూతకు రాని తోటలలో మల్టీ-కే (13:00.45-10 గ్రాములు)ంజింక్(1.5 గ్రాములు)ంబోరాన్(1 గ్రాము) లీటరు నీటికి కలిపి ఖచ్చితంగా పిచికారీ చేయాలన్నారు. పూత మొగ్గ దశలో ఉన్నప్పుడు తేనె మంచుపుగురు, వివిధ రకాల పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ (1.6 మి.లీ) మరియు తెగులు నివారణకు మాంకోజెబ్ (2 గ్రాములు ) లేదా కార్బెన్డజిమ్ (1 గ్రాము), వేప నూనె (2-3 మి.లీ), ఆర్కా మాంగో స్పెషల్ ( 5 గ్రాములు), జిగురు(0.3 మి.లీ) లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. రెండవ పిచికారీలో బుప్రొఫుజెన్ (2 మి.లీ) లేదా బుప్రొఫుజెన్ ం అసిపాట్ (1 గ్రాము) హెక్సాకోనజోల్ (2 మి.లీ) లేదా మాంకోజెట్ ం కార్బెన్ ఆజమ్ (1.5 గ్రాములు)బోరాన్ (1 గ్రాము) తో పాటు జిగురు (0.3 మి.లీ) కలిపి పిచికారీ చేయాలన్నారు. మొదటి పిచికారీలో జింక్ లేదా బోరాన్ కలపక పోతే రెండవ పిచికారీలో కలిపి పిచికారీ చేస్తే పూత మరియు పిందె బాగా నిలబడుతుందన్నారు. తేనె మంచు పురుగును సమర్థవంతంగా నివారించటం కోసం ఒక్కో మామిడి చెట్టుకు పసుపు రంగు జిగురు అట్టలనువేలాడ దీయాలన్నారు. మామిడి రైతుల సలహాలు సూచనల కొరకు సంబంధిత రైతు భరోసా కేంద్రంను సంప్రదించాలని ఉద్యానవన అధికారి జయభరత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు పాల్గొన్నారు.

## పులివెందులలో టిడిపికి ఒకసారి అవకాశాన్ని ఇవ్వండి

### పులివెందుల టిడిపి ఇంచార్జీ బిటెక్ రవి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందులలో టిడిపి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఒకసారి అవకాశం కల్పిస్తే పులివెందుల మున్సిపాలిటీలో అభివృద్ధి అంటే ఏమిటో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రజల ముంగిటికి తీసుకొస్తామని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బిటెక్ రవి పేర్కొన్నారు. బుదవారం పులివెందుల పట్టణంలోజయమ్మ కాలనీ ,వాసవి కాలనీ,చిన్న కొండారెడ్డి కాలనీ లలో బిటెక్ రవి మరియు ఆయన సతీమణి లతా రెడ్డి లు స్థానిక నాయ కులతో కలిసి బాబు ష్యూరిటి - భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ప్రజలకు వైకాపా ప్రభుత్వం చేసే స్వార్ధ పనుల గురించి వివరించారు. పులివెందుల లో ఉద్యోగ కల్పన కల్పించే అభివృద్ధి పనులు ఏమాత్రం చెప్పట్ట లేదన్నారు.ప్రజలకు ముందు ఆర్థికంగా బలపడేందుకు అవసరమయ్యే పరిశ్రమలు పెట్టకుండా ప్రజలను జగన్ మభ్య పెడుతున్నారని అన్నారు.ప్రజలు ఉద్యోగాలు లేక నానా ఇబ్బందులు పడుతుంటే పట్టణాన్ని సుందరీకరణ చేస్తే ఏమి ప్రోయోజనం వస్తుంది అని అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు. పట్టుమని పది సంవత్సారాలు కూడా పూర్తి కాకముందే బలంగా వున్న భవనాలను పగల కొట్టి మళ్ళీ నిర్మాణాలు చేస్తున్నారు అని దీని వలన ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతోంది అని,ప్రస్తుతం అభివృద్ధి పేరుతో 650 కోట్ల రూపాయలు వెచ్చించి సుందరీకరణ పనులు చేశారని దీనివలన ప్రజలకు ఆర్థిక ప్రయోజనం ఏమీ లేదు అని ఇదే సొమ్ముతో ఒక ఇండస్ట్రీ పెట్టి వుంటే వేల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. కేవలం ఇక్కడ చేపట్టిన ప్రతి పనిలో వచ్చే 7శాతం జే టాక్స్ , కమిషన్ కోసమే అని ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టడం అని అన్నారు.కావున ప్రజలు వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గ్రహించి మీ యొక్క ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలి అని ఒక్క సారి తెదేపాకు అవకాశం ఇవ్వాలని ప్రజల్ని కోరారు.



## మానవ సేవే మాధవ సేవ అంటున్న రంజిత్ కుమార్

### ఆర్య శ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కూ అరుదైన గౌరవం..



**కడప మేజర్‌న్యూస్ :** మనిషిని మనిషే ఆదుకోవాలి అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని అంటున్న ఆర్య శ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ టికె రంజిత్ కుమార్ అన్నారు, కడప నగరంలోని బృంద వృద్ధాశ్రమం తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగాసన్మానంచేశారు, కడప నంద్యాల జిల్లాలో పలు రకాల సేవలు అందిస్తున్న ఆర్య శ్రీ స్వచ్ఛంద సేవా సంస్థకు అరుదైన గౌరవం ఇచ్చి ట్రస్ట్ చైర్మన్ టీకే రంజిత్ కుమార్ ను, తన కూతురు టీకే ఆర్యశ్రీ కి కడప జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా ఘనంగా సన్మానించి వారి గుర్తుగా మెమొంటో ఇవ్వడం జరిగింది, అనంతరం చైర్మన్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒకరిలో సేవ చేయాలనే ఆలోచన పుట్టాలని మనిషికి మనిషే సహాయపడాలని తెలియపరిచారు, మనకు ఉన్న దాంట్లో మరొకరికి సహాయ పడడం అంతకంటే మరొక ఆశీర్వాదం ఉండదని పేర్కొన్నారు, నాకు సన్మానం అవార్డు ఇవ్వడం వలన సేవ చేసేందుకు నాకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు, నా సేవలను గుర్తించి నాకు అవార్డు ఇచ్చినందుకు బృందా వృద్ధాశ్రమం చైర్మన్ బాల సుబ్బయ్య కూ వారిసతీమణికి,ముఖ్య అతిథులకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు..

## రాయితీపై వైయస్సార్ పశు బీమా

### మండల పశు వైద్య అధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి



**రాజుపాళెంమేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వైయస్సార్ పశు బీమా పథకం ద్వారా పశు వులకు భీమా చేయించుకోవాలని మండల పశువైద్యాధికారి కె ప్రదీప్ కుమార్ రెడ్డి తెలిపారు బియ్యం కార్డు దారు దారిద్ర రేఖకు దిగువ ఉన్న లబ్ధిదారులు 80శాతం తో దారిద్ర రేఖకు ఎగువ ఉన్న లబ్ధిదారులకు 50 శాతం రాయితీ ప్రీమియంతో బీమా చేస్తామన్నారు పశువులు ముర్రాజాతి గేదెలకు 80 శాతం రాయితీతో అందించే బీమా రూ 30,000 వేలు ప్రభుత్వ సబ్సిడీ రూ1,536 లబ్ధిదారులు చెల్లించ వలసిన ప్రీమియంరూ384 దారిద్ర రేఖకు ఎగువ 50శాతం రాయితీ ప్రభుత్వం అందించే సబ్సిడీ రూ960 లబ్ధిదారులురూ960 చెల్లిం చాల న్నారు నాటు ఎ నుము పాడి పశు వుకు అందించే బీమా రు 15000 వేలు 80 శాతం రాయితీతో ప్రభుత్వం అందించే సబ్సిడీరూ 768 లబ్ధిదారురూ 192 చెల్లించాలన్నారు దారిద్య రేఖకు ఎగువ 50 శాతం రాయితీసబ్సిడీ రూ 480 లబ్ధిదా రులు రూ480 చెల్లించాలన్నారు ఒక కుటుంబానికి ఐదు పశువుల వరకు బీమా చేయించుకోవచ్చు అన్నారు ఆవు జాతి పశువులకు కూడా ఇదే బీమా ప్రీమియం వర్తిస్తదన్నారు మూడేళ్ల పాటు ఈ బీమా వర్తిస్తుంది అన్నారు అలాగే గొర్రెలు మేకలు కలిగిన వారు ఒక కుటుంబానికి 50 జీవాల వరకు బీమా చేయించు కోవ చ్చు అన్నారు అందించే బీమారూ 6,000వేలు బియ్యం కార్డుదారు దారిద్ర రేఖకు దిగువ 80 శాతం రాయితీతో ఏడాదికి సబ్సిడీరూ144 లబ్ధిదారులురూ36 రెండేళ్ల సబ్సిడీరూ216 లబ్ధిదారులురూ54 మూడేళ్లకు సబ్సిడీరూ300 లబ్ధిదా రులురూ75 ప్రీమియం చెల్లించాల న్నారు దారిద్యరేఖకు ఎగువ ఉన్నవారు 50 శాతం రాయితీతో ఏడాది సబ్సిడీరూ90 లబ్ధిదారులు రూ90 రెండేళ్లకు సబ్సిడీరూ135 లబ్ధిదారులురూ135 మూడేళ్ల సబ్సి డీరూ187.50 లబ్ధిదారులు రూ187.50 ప్రీమియం చెల్లించాల న్నారు ప్రీమియంపై బ్యాంకు చార్జీల నిమిత్తం3శాతంలబ్ధిదారులు అద నంగా చెల్లించాల్సి ఉంటుంద న్నారు మరిన్ని వివరాలకు సంబ ంధిత పశు వైద్య కేంద్రంలో సంప్రది ంచాల న్నారు ఈ అవకాశాన్ని పశువులు జీవాలు పెంపకం దారులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు

## వైయస్సార్ ఆసరా నాలుగవ విడత సంబరాలు




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిధిలో కొత్తపల్లి పంచాయతీకిసంబంధించి హౌసింగ్ బోర్డ్ లో ఉన్న ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసినవైఎస్ఆర్ ఆసరా 4 వ విడతకార్యక్రమంలో పాల్గొని డ్వాక్రాఅక్కాచెల్లెమ్మల కోసం ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల లబ్ది పొందిన డ్వాక్రా మహిళలు ఈ సందర్భంగా శాసన సభ్యులు రాచమల్లుశివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఈకార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, మార్తలఓబుల్ రెడ్డి,ఎంపీటీసీలు,గోపాల్ , తుపాకుల బాలాజీ, పేరం సునీత,వార్డు మెంబర్లు వైఎస్ఆర్సిపి నాయకులు మండలఅధికారులు, వైఎస్ఆర్సిపిమహిళా నాయకులు లబ్ధిదారులుపాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 39 వార్డు హనుమాన్ నగర్ కోతి సమాధి వద్ద బుధవారం దాదాపు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డును సిసి రోడ్డు, కాలువలతో అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ పాలకమండలి ఆధ్వర్యంలో41వార్డులలోఅభివృద్ధిజరిగిందనివివరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ అనిల్, వైఎస్ఆర్సిపి వార్డు ఇన్చార్జులు మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీనే గెలిపించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీనే గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వినాయక నగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని కొనసాగించడం ఆయనతోనే సాధ్యమని వివరించారు. సీఎం జగన్ పాలనలో డ్వాక్రా రుణాలు మాఫీ, అమ్మఒడి, రైతు భరోసా, చేయూత, చేదోడు, వసతి దీవేన, విద్యా దీవేన, పిం ఛన్ కానుక, కాపు నేసోతం, ఈబీసీ నేస్తం, పేదలందరికీ ఇళ్లు, పట్టాల పంపిణీ, ప్రజల ఖాతాల్లోకి ఎలాంటి అవినీతి లేకుండా అందించారన్నారు. ఈ పథకాలన్ని కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వార్డు ఇంచార్జ్ అగ్గారపు శ్రీనివాసులు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ మల్లికార్జున యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీతోనే బీసీలకు సముచిత స్థానం...

– ఆశీర్వదించండి...అండగా ఉంటా...

– తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్

**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారములోకి వస్తేనే బీసీలకు సముచిత స్థానం దక్కుతుందని తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం పెద్దతిప్ప సముద్రం మండలం టి. సదుం గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీల కోసం చంద్రబాబు నాయుడు అమలు చేసిన పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. టీడీపీ, జనసేన పార్టీల సమన్వయంతో ముందుకెళ్లి తంబళ్లపల్లిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేయాలన్నారు. బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక అక్రమ రవాణా, అరాచకాలు, అక్రమ కేసులు బనాయించడం జరుగుతోందని ఆరోపించారు. తంబళ్లపల్లిలో మరింత అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుదుము శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్లు ఆనంద రెడ్డి, నారాయణస్వామి రెడ్డి, పాలగిరి సిద్ధ, జనసేన కోఆర్డినేటర్ సాయినాథ్, టి. సదుం సర్పంచ్ శారదమ్మ, రాష్ట్ర వడ్డెర సాధికార సభ్యుడు పల్లపు నాగార్జున, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వల్లిగట్ల వెంకటరమణ, రాయచోటి రజక సాధికార కన్వీనర్ జ్ఞానమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకరపు జయరాం, మేకల రెడ్డి శేఖర్, రాష్ట్ర యాదవ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కోమటం నాగరాజు, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, పార్లమెంట్ కురబ సాధికార కన్వీనర్ జనార్ధన్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మోడెం సిద్దప్ప, పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డియ్యా, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, మాజీ జెడ్పీటీసీ ఈశ్వరప్ప, జనసేన మండల కన్వీనర్ శంకర, ముద్దసాని నాగరాజు, దేవేంద్ర, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన రెడ్డి. క్లస్టర్ ఇంఛార్జి రమణ, కనకంటి ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు చిన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి లు శివానంద, దేవరింటి కుమార్, క్లస్టర్ ఇంఛార్జి మద్దయ్యగారిపల్లి హరి, ఎస్సీ సెల్ కార్యదర్శి తమక శ్రీనివాసులు, యూనిట్ ఇంఛార్జిలు రమేష్, ప్రభాకర, బాబు, ఈశ్వర, నరసింహులు, చిన్నా, మాజీ సర్పంచ్ నారాయణ, సుభద్రమ్మ, మైనారిటీ నాయకులు పక్రుద్దీన్, మస్తాన్, చింతకాయల వినోద్, బీరంగి ఆనంద, భయ్యా రెడ్డి, రమణ, శంకర్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# టిడిపి , వైసీపీ ఇరువర్గాల మధ్య ఘర్షణ



**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం అయినా ముద్దనూరు లో టిడిపి ,వైసీపీ ఇరువర్గాల దాడులు చోటు చేసుకున్నాయి , స్థానికులు తెలిపిన వివరాల్ల ప్రకారం గత కొన్ని రోజుల్లో ముద్దనూరు పట్టణానికి చెందిన శశిధర్ రెడ్డి అనే అతను టిడిపి లోకి వెళ్లారు , ఈ రోజు కొంతమందిని పార్టీ లోకి చేర్పించి భూపేష్ రెడ్డిని ఆహ్వానించారు , ఇంతలో తన బంధువు అయినా మునిరాజారెడ్డి శశిధర్ రెడ్డి తో మాట్లాడి మనం అంత బంధువులం విడిపోవడం ఎందుకు అని నచ్చచెప్పి మాట్లాడుతూ ఉండగా ఇంతలో భూపేష్ రెడ్డి వర్గీయులు అక్కడికి చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య కుర్చీలు , రాళ్ళు ఇసురుకున్నారు , ఈ దాడి లో ఇరు వర్గాల వారికీ స్వల్ప గాయాలయ్యాయి , ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ లో రావడం వైసీపీ నేతలు జీర్ణించుకోలేక ఇలా చేసారని ఆయన తెలిపారు , జమ్మలమడుగు లో ఓడిపోతారని భయంతో ఇలా చేస్తున్నారని ఆయన తెలిపారు , ఏమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా బందువు అయినా శశిధర్ రెడ్డి ని మాకు దూరం చేయాలనీ చూస్తున్నారని , ఆయనను మేము ఎవరం కూడా బలవంతంగా మేము మా పార్టీ లోకి రావాలని మేము చూడలేదని ,బందుత్వంలో ఎన్నో సమస్యలు ఉంటాయని తెలిపారు ,దేవగుడి వాళ్ళు రౌడీ రాజకీయాలని చేస్తే సహించేది లేదని తెలిపారు.

# బృంద వృద్ధాశ్రమంలో మానవ హక్కుల రాష్ట్ర వింగ్ చైర్మన్ టీ ఓబులేసును సన్మానించి అవార్డు బహూకరించారు



మానవ హక్కుల రాష్ట్ర వింగ్ చైర్మన్ ఓబులేసును సన్మానిస్తూ..

**కడప మేజర్ న్యూస్ :** మనం జీవితంలో ఏం సంపాదించాం అంటే నేను మనిషిగా ఒక మనిషికి సహాయపడతా అనే గుణం అంటున్న మానవ హక్కుల అవగాహన సంఘం గ్రా రాష్ట్ర వింగ్ చైర్మన్ తాళ్లపాక ఓబులేసు, ఆయన సేవలను గుర్తించి బృంద వృద్ధాశ్రమంలో చైర్మన్ బాల సుబ్బయ్య, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా తళ్లపక ఓబులేసు ను సన్మానించి మేమెంటో ఇచ్చారు, అలాగే బృంద వృద్ధాశ్రమం తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా జిల్లాలో సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవ మూర్తులకు అవార్డ్స్ బహుకరించడం జరిగిందని బృంద వృద్ధాశ్రమం చైర్మన్ బాల సుబ్బయ్య అన్నారు, అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయడం ఒక అదృష్టంగా భావించాలని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన సందేశం అన్నారు, మనం చనిపోయాక మన వెనకాల ఏమీ తీసుకపోలేం ప్రతి ఒక్కరు మనిషికి మనిషే సహాయపడాలి అనే ఆలోచనతో మనకున్న దాంట్లో మరొకరికి సహాయపడాలని పేర్కొన్నారు, జిల్లాలో సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రతి ఒక్కరికి నా అభినందనలని తెలిపారు, ఈ సందర్భంగా తాళ్లపాక ఓబులేసు మాట్లాడుతూ మనిషిని మనిషి గుర్తించినట్లు సేవ చేస్తున్న నన్ను సేవా భావం కలిగిన వృద్ధాశ్రమం చైర్మన్ బాల సుబ్బయ్య గుర్తించి నన్ను సన్మానించడం నాకు సేవ చేసేందుకు నన్ను ప్రోత్సహించినట్లు అని అన్నారు, ప్రతి ఒక్కరూ సేవ చేయాలి అని మనిషిని మనిసే గుర్తించాలని తెలిపారు, జిల్లాలోని పలు సేవా సంస్థల చైర్మన్లు అంబవరం ప్రభాకర్ రెడ్డి కలిసి వృద్ధాశ్రమం చైర్మన్ బాల సుబ్బయ్య ను వారి సతీమణి నీ ఘనంగా సన్మానించారు, వృద్ధులకు ఒక కొడుకు లాగా సేవ చేస్తున్న బాలసుబ్బయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సేవాసంస్థలప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు..



బృందా వృద్ధాశ్రమం చైర్మన్ బాలసుబ్బయ్యను వారి సతీమణిని సన్మానిస్తున్న దృశ్యం



# వైసిపి బీసీ నేత నల్లబోతుల జ్యోతిషర్ బాబు మృతి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణం వైసిపి బీసీ నేత బోయపాలెం కు చెందిన నల్లబోతుల జ్యోతిషర్ బాబు(59) బుధవారం హైదరాబాద్లోని స్టార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. వెంటనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డి బయలుదేరి వెళ్లారు. ఒక మంచి మిత్రుడు మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను.అన్నారు

# ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డికి పదవీ విరమణ



**లింగాల మేజర్‌న్యూస్:**

లింగాల మండలంలోని కోమ న్నోతల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో హెడ్మాస్టర్ గా ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస రెడ్డి ఆయన ప్రధానోపాధ్యాయుడిగా 41 సంవత్సరం ఉపాధ్యాయునిగా ఉండి బుధవారం పదవీ విరమణ సందర్భంగా ఆ హైస్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. విద్యార్థులు కోలాటాల సందడితో తన ఉపాధ్యాయులను శ్రీనివాసరెడ్డి ఉపాధ్యా యులను ఎంతగానో అలరించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా జీవిత చరిత్రలో నేను నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి అహర్నిశలు శ్రమించి కష్టపడి చదివి ఉన్నతమైన టీచర్ పోస్ట్ సంపాదించుకోవడం జరిగిందని ఆయన అన్నారు.కమలాపురం నియోజక వర్గంలోని వీరప్నాయిన్పల్లి మండలం గోనుమాకుల పల్లె గ్రామంలో ఉన్న నర్రావుల గంగిరెడ్డి చిన్న లక్ష్మమ్మ పుణ్య దంపతులకు 02-01-1962 మంగళవారం ద్వితీయ సంతానంగా జన్మించారు తన జన్మస్థలమైన గోనుమాకుల పల్లెలోని తన విద్యను పూర్తి చేశారు కేజీ నుంచి పీజీ వరకు ఉన్నత విద్య వీరపనాయుని పల్లెలో లోని శ్రీ సంగమేశ్వర హైస్కూల్లో విద్యభ్యాసాన్ని పూర్తి చేశానన్నారు. చిన్నప్పటి నుంచి చదువులో మంచి పేరుందన్నారు. అలాగే పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో ఉత్తమ స్థానాన్ని సైతం కైవసం చేసుకున్న అన్నారు. ఇంటర్మీడియట్ విద్యను కూడా వీరపనేని పల్లెలోని జివిన్పిస్ర్ జూనియర్ కళాశాలలో పూర్తి చేశాను అన్నారు. ఇంటర్లో కూడా ఎప్పటిలాగే మంచి ప్రతిభ కనబరిస్తూ కళాశాలలో ప్రథమ స్థానాన్ని పొందారు. తదుపరి ప్రస్తుత అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని టీచర్ ట్రైనింగ్ నందు టిటిసి పూర్తి చేశారు. అతి చిన్న వయసులో అనగా 20 సంవత్సరములకే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా ఉద్యోగం సాధించారు. అన్నదాతల ప్రాణదారమైన మైలవరం జలాశయం ఉన్న మండలం మైలవరం మండలంలోని కోన అనంత గ్రామాల్లో తన ఉద్యోగ జీవితాన్ని 14-061982 సోమవారం నాడు ఆరంభించారు. వారు పంతులు అయిన పది రోజులకే బదిలీపై కొండాపురం మండలం లింగమనేని పల్లె పాఠశాల యందు పని చేరారు. ఒకవైపు తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు బిఏ బీఈడీ లను పూర్తి చేశారు. పెండ్లిమర్రి మండలం అగ్రహారం గ్రామంలోని ఉపాధ్యాయురాలు లీలావతి ని తన అర్ధాంగిగా 29-09-1948లో పరిణయ మాడారు. వారికి ముగ్గురు పిల్లలు ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయిపెద్ద కుడాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయురాలిగా వారు బాధ్యతలు 2013 లో చేపట్టారు. తదుపరి బదిలీపై తొండూరు మండలం సంతకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరారు. జూలై 2023 లోకోమన్నోతల పాఠశాలలోని చింతల వెంకటరమణ స్వామి ఆశీస్సులతో విధుల్లో చేరారు.తను అనంతపురంలోని తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు తనకు ఉద్యోగ జీవితానికి ముగింపు పలకరు ఇది ఆ గొప్ప మహా ఉపాధ్యాయుని ప్రయోజక ప్రస్థానం అని అన్నారు. ప్రయోజక ప్రస్థానం అని చెప్పడం కంటే తన పిల్లలు కాకపోయినా తల పిల్లలుగా భావించే ప్రతి విద్యార్థిని గొప్ప చదువులో చదువుకునేలా చేసి మంచి ఉద్యోగస్తులను చేయాలని నా ఆశ అన్నారు. కోమన్నోతల జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి నా పదవీ విరమణకు వచ్చిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ఎంఈఓ 1 నారాయణరెడ్డి, ఎంఈఓ టు ప్రసాద్, ఇంచార్జ్ హెచ్ఎం గంగ శేఖర్ రెడ్డి,నారాయణస్వామి,ఉమామహేశ్వరి,అనసూయ, వీర భాస్కర్,నాగార్జున రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,నాగార్జున వ్యాయామం ఉపాధ్యాయులు,మల్లికార్జున రెడ్డి,తన సమస్త బంధుమిత్రులు తన పదవీ విరమణ ప్రస్థానానికి వచ్చి సన్మాన గ్రహీత శ్రీనివాస రెడ్డి ని సన్మానించడం జరిగింది

# ప్రొద్దుటూరులో ప్రతి వ్యాపారికి మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ ఇస్తుంది

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు లో ప్రతి వ్యాపారికి మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ ఇస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ చాంబర్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలోని పురపాలక కౌన్సిల్ సమావేశ భవనంలో సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిందని, అందులో కొన్ని అంశాలు ఆమోదించడం జరిగిందని వివరించారు. లైసెన్స్ మంజూరు విషయంలో మున్సిపల్ కౌన్సిల్ కు కానీ, ఛైర్మన్ కు కానీ, తనకు కానీ ఎటువంటి ప్రమేయం వుండదని, ప్రొద్దుటూరు లో ఎవరైనా వ్యాపారం ఏర్పాటు చేసుకోవాలంటే ట్రేడ్ లైసెన్స్ కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకుంటారని, అన్ని అంశాలు సబబుగా వుంటే ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేస్తారని, ట్రేడ్ లైసెన్స్ ఇవ్వకుంటే కోర్టుకు వెళ్ళే అవకాశం ఉందని వివరించారు. ప్రొద్దుటూరు లో ప్రవీణ్ రెడ్డి బార్ కూడా ట్రేడ్ లైసెన్స్ ఇచ్చారని గుర్తు చేశారు. కార్పోరేట్ సంస్థలు పట్టణంలోకి ప్రవేశించే సమయంలో ప్రజాభిష్టాన్ని గౌరవిస్తూ, స్థానిక వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా వ్యవహరించాల్సిన అవసరం ప్రజా ప్రతినిధిగా తనపై వుందన్నారు. టిడిపి ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డిని ప్రతిదానికి విమర్శ చేయటం సబబు కాదన్నారు. ట్రేడ్సీఎంఆర్ బిల్డింగ్ కట్టింది బుశెట్టి వారి స్థలంలో అని, రూల్స్ ప్రకారం ఢీవియేషన్ లేకుండా కట్టారని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారని, నాడు అక్కడ సీఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తారని, తనకు గాని, మున్సిపాలిటీకి గానీ తెలియదని వివరించారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా తాము ప్రవర్తించమని స్పష్టం చేశారు. కేవలం ప్రారంభానికి ముందు రోజే అక్కడ సీఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేసినట్లు, ప్రారంభోత్స వానికి తనను ఆహ్వానించిన సమయంలోనే తెలిసిందని, స్థానిక వ్యాపారుల కోరిక మేరకు తాను ఆ ప్రారంభోత్స వానికి వెళ్లలేదని తెలిపారు. చిన్న చిన్న పట్టణాల్లో కాకుండా పెద్ద పట్టణాల్లో మాత్రమే కార్పోరేట్ సంస్థలను అనుమతించే నిర్ణయం తీసుకోవాలని మునిసిపల్ కౌన్సిల్ ఒక ప్రతిపాదన చేశామని వివరించారు. ప్రతిపక్షాలు ప్రొద్దుటూరు అభివృద్ధికి సలహాలిస్తే స్వాగతిస్తా_మన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలోరాష్ట్రవ్యాప్తంగాటిడిపి వారు అబద్ధాలను నమ్ముకున్నారని విమర్శించారు. తాను సంపాదించే ప్రతి రూపాయి లో ప్రజలకు వాటా వుందని, ప్రవీణ్ తనకన్నా 10 రెట్లు ఆస్తిపరుడని తెలిపారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సీఎం లక్ష్యం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి ముఖాలలో సంతోషం చూడడమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ బజార్ రోడ్డు సమీపంలోని రిషి అపార్ట్మెంట్ వద్ద 1, 35, 36, 37, 38, 39, 40, 41 వార్డులకు సంబంధించి, సాయంత్రం ఎంపిడివొ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు భరోసా అని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇచ్చిన ప్రతి హామీ తోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ వేల వైఎస్ జగన్మోహన్రెడ్డి దేశంలోనే ఉత్తమ సీఎంగా నిలిచారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మహిళలను మోసగించి నేడు అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి మాటలు చెబుతూ మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి మోసపూరిత హామీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్పీసిఏ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, 1 వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, 35 వార్డు కౌన్సిలర్ పిట్ట బాలాజీ, 39 వార్డు కౌన్సిలర్ అనిల్ , 40 వార్డ్ కౌన్సిలర్ రావులకొల్లు అరుణ, 41 వార్డు కౌన్సిలర్ గంజికుంట రామాంజనమ్మ, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, మెప్మా పీడీ కెజీయా, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాల్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా జరగాలి

## ఎటువంటి తప్పు చేసినా, చేయాల్సిన పని చేయకపోయినా చర్యలు తప్పవు

## నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా జరగాలని, ఎటువంటి తప్పు చేసినా, చేయాల్సిన పని చేయకపోయినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాధారణ ఎన్నికలు – 2024 పై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు వారికి అప్పగించిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి పనులను పూర్తి చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 22న ప్రకటించిన తుది ఎన్నికల జాబితా పై సమీక్షిస్తూ ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు ఉండకూడదన్నారు. ఎన్నికలకు సంబంధించి ఆన్లైన్లో లాగిన్లను అత్యంత జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. నోడల్ అధికారులు వారు నిర్వర్తించాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ ఆర్డీవోలు, ఈఆర్ఓ లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ అభిశిక్త్ కిషోర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాయచోటి అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.అభిశిక్త్ కిషోర్ ను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కలెక్టర్ ను కలిశారు.సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రజలకు అందించే విషయంలో తాము పూర్తిగా సహకారం అందిస్తామని, రాయచోటి నియోజక వర్గంతో పాటు జిల్లా అభివృద్ధిని సమిష్టి కృషితోసాదిద్దామనినూతనకలెక్టర్‌కుశ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు ఇరువురు కలిసి చర్చించారు.